

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్

STATE VISION

శనివారం 20-06-2026 పేజీలు : 16

## నేరాల నివారణకు నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలి

→ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి

→ మంచాల పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ

ఇబ్రహీంపట్నం, జూన్ 19 (విజన్ ఆంధ్ర ) : నేరాల నివారణకు నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి అన్నారు.

14 పేజీలో...

## అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ల సీజ్

**ఎదుట్ల నుండి గోపాల్‌పేటకు మట్టి రవాణా..**

**గోపాల్‌పేట పోలీసుల చర్య.. మైనింగ్ శాఖకు నివేదిక**

గోపాల్‌పేట, జూన్ 18:(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు భారీ టిప్పర్లను గోపాల్‌పేట పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎదుట్ల గ్రామం నుండి గోపాల్‌పేట వైపునకు అక్రమంగా మట్టి రవాణా జరుగుతోందనే నమ్మదగిన సమాచారంతో పోలీసులు నిఘా పెట్టారు.

10 పేజీలో...

## రూ.87 కోట్ల విలువైన సీఆర్ఎఫ్ రోడ్ల పనులకు శంకుస్థాపన

- తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయి
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డి



రంగారెడ్డి ప్రతినిధి, జూన్ 19 (విజన్ ఆంధ్ర ) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో చేపట్టిన, పూర్తయిన సుమారు రూ. 87 కోట్ల విలువైన సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఎఫ్) రోడ్ల పనులకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

14 పేజీలో...

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చల్ల మధుసూదన్.**

6 పేజీలో...



## ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం..

**8 వ్యాపార సంస్థలకు రూ.[illegible] జరిమానా**

- చేవెళ్లలో ప్రత్యేక తనిఖీలు.. నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం
- నిబంధనలు అతిక్రమిస్తే సీజ్ తప్పదు: కమిషనర్ యాదగిరి

2 పేజీలో...






## ల్యాబ్ టెక్నీషియన్, ఎస్టీఎల్ఎస్ పోస్టుల తాత్కాలిక ఎంపిక జాబితా విడుదల

- జిల్లా కలెక్టర్ కార్యాలయ వెబ్‌సైట్‌లో జాబితా ప్రచురణ
- లోపాలు, పెండింగ్ పత్రాలపై అభ్యంతరాలకు అవకాశం
- డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో పత్రాల సమర్పణకు మూడు రోజుల గడువు
- గడువు దాటిన తర్వాత వచ్చిన అభ్యంతరాలు పరిగణనలోకి రావని స్పష్టీకరణ

13 పేజీలో...



# అభినయ ఆర్ట్స్ వారి హనుమా అవార్డ్స్ నాటకోత్సవాలు

తిరుపతి : అభినయ ఆర్ట్స్ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 18 నుంచి 26వ తేదీ వరకు హనుమా అవార్డ్స్ నాటకోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అభినయ ఆర్ట్స్ వ్యవస్థాపక కార్యదర్శి బీఎన్ రెడ్డి తెలిపారు. తిరుపతిలో మీడియా సమావేశంలో బీఎన్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఈ కళావేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందులో భాగంగా టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్ వారి సౌజన్యంతో ఈ ఏడాది తొమ్మిది రోజులపాటు జరిగే వేడుకలకు పద్యనాటకాలు, సాంఘిక నాటికల ప్రదర్శనకు కళాకారుల నుంచి దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వీటిలో ఎనిమిది పద్యనాటకాలను, 12 సాంఘిక నాటికలను ఎంపిక చేసినట్లు వివరించారు. వీటితోపాటు కూచిపూడి, భరతనాట్యం, జానపద బృంద నృత్యాలతోపాటు సోలో నృత్యాల పోటీలకు 217 దరఖాస్తులు వచ్చినట్లు వివరించారు. ఇంకనూ నృత్య పోటీల్లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు 95811 54667 నెంబరులో సంప్రదించాలని సూచించారు. అనంతరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అభినయ ఆర్ట్స్ అధ్యక్షుడు మబ్బు సూర్యనారాయణరెడ్డి, ధర్మప్రచార పరిషత్ పూర్వపు కో-ఆర్డినేటర్ చెన్నకేశవ నాయుడు, ట్రాన్స్కో రిటైర్డ్ సీఈ కృష్ణారెడ్డి, విశ్వం టాలెంట్ స్కూల్స్ అధినేత విశ్వనాథరెడ్డి, పీఆర్ నాయుడు, దామోదర గుప్తా, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...



భూపాలపల్లి జిల్లా,రేగొండ, జూన్ 19( విజన్ ఆంధ్ర ): లోకసభలో ప్రతిపక్ష నాయకుడు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని రేగొండ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ కూడలి వద్ద ఉమ్మడి రేగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రేగొండ మండల కేంద్రంలోని పిహెచ్సి లో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వీరేందర్, ప్రధాన కార్యదర్శి మేకల. బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు పోలేపాక సాంబయ్య, యువజన కాంగ్రెస్ రేగొండ మండల అధ్యక్షులు కోయిల క్రాంతి, రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు మేకల శివ, ప్రధాన కార్యదర్శి ముద్దమల్ల నరేష్, పున్నం ప్రవీణ్,సోషల్ మీడియా ఇన్చార్జ్ మొలుగురి శ్రీను,నారాయణపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఘనపాక కోటి, యూత్ నాయకులు దుంపేటి నాగరాజ్,కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో రాహుల్ గాంధీ పాత్ర విశిష్టం

## - దేవర సమతావెంకట్ రెడ్డి

### - చేవెళ్లలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



చేవెళ్ల, జూన్ 19 (విజన్ ఆంధ్ర): ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్న నాయకుడు అని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. దేశంలోని యువత, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన నిరంతరం తన గళాన్ని వినిపిస్తున్నారని సమతావెంకట్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని, మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల సేవలు చిరస్మరణీయమని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, సమానత్వం, సోదరభావం, సమ సమాజ నిర్మాణమే ఆయన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి శైలజఆగిరెడ్డి, కౌన్సిలర్లు ముడవత్ కృష్ణానాయక్, మద్దెల శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనే ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పడాల రాములు, రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, నాయకులు అజీజ్ (లియఖత్), నడిమొల్ల శంకర్, అత్తెల్లి రవీందర్ రెడ్డి, ఖదీర్ హుస్సేన్, అబ్దుల్ గని, మహేష్ కుమార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం..

## 8 వ్యాపార సంస్థలకు రూ.36,500 జరిమానా

### - చేవెళ్లలో ప్రత్యేక తనిఖీలు.. నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం

### - నిబంధనలు అతిక్రమిస్తే సీజ్ తప్పదు: కమిషనర్ యాదగిరి



చేవెళ్ల, జూన్ 19 (విజన్ ఆంధ్ర): సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించి చేవెళ్లను పర్యావరణహిత పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు వ్యాపార సముదాయాల్లో పారిశుధ్యం, ప్లాస్టిక్ నిషేధం, ట్రేడ్ లైసెన్స్‌లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. శ్రీ బాలాజీ ట్రేడర్స్, మల్లికార్జున ప్లాస్టిక్, అయ్యప్ప పేపర్ ప్లేట్స్, శ్రీ విజయదుర్గ వైన్స్, వీరేశం ట్రేడర్స్, గణపతి మెడికల్, వాసవి కిరాణం, శ్రీ బాలాజీ కిరాణం, లక్కీ బేకరీ, సాయి శ్రీనివాస కిరాణం, బాలాజీ, రామేశ్వర్ స్వీట్స్, అభిరుచి దాబా, అగ్ర మిఠాయి బండార్, మైత్రి రెస్టారెంట్‌లలో తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధిత ప్లాస్టిక్ సంచులు విక్రయించడం, పారిశుధ్య లోపాలు గుర్తించిన 8 వ్యాపార సంస్థలపై మొత్తం రూ.36,500 జరిమానా విధించి ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ యాదగిరి మాట్లాడుతూ... సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం చట్టవిరుద్ధమని, వ్యాపారులు పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్రతి వ్యాపార సంస్థ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని, గడువు ముగిసిన వారు వెంటనే పునరుద్ధరించుకోవాలని ఆదేశించారు. హోటళ్లలో పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. రానున్న రోజుల్లోనూ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్లు నరేందర్, ఉమేందర్ సింగ్, వెంకటేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



ఉట్నూర్, జూన్ 19, (విజన్ ఆంధ్ర) : యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మరియు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఉట్నూర్ మండలం శ్యాంపూర్ లో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, లోక్ సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు శ్యాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన యువ నాయకులు. యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ దేశంలో జరుగుతున్న అరాచక పాలనను పార్లమెంట్ లో ప్రశ్నిస్తున్న ఏకైక దమ్మున్న నాయకుడు రాహుల్ గాంధీ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఖానాపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అరకిల్ల పరమేశ్వర్ రావ్, ఉట్నూర్ మండల అధ్యక్షుడు తిగుట్ల రాజ్ కుమార్, జాదవ్ కృష్ణకాంత్, సాయి, కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే ధ్యేయంగా బాధ్యతలు నిర్వర్తిస్తా:

## – పత్తి సత్యనారాయణ



చేవెళ్ల, జూన్ 19 (విజన్ ఆంధ్ర) : పార్టీ నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల మధ్య పనిచేస్తానని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ అన్నారు. భారతీయ జనతా పార్టీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శిగా ఆయనను పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా శుక్రవారం పత్తి సత్యనారాయణ చేవెళ్లలో 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి, సీనియర్ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవనే తన ప్రధాన లక్ష్యంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గ ప్రజలకు చేరవేయడానికి కృషి చేస్తానన్నారు. పార్టీ ఆశయాలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో సమన్వయంగా పనిచేస్తానని చెప్పారు. అప్పగించిన బాధ్యతలను నిబద్ధత, అంకితభావంతో నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ఆయన నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. పత్తి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో చేవెళ్లలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ సంక్షేమ పథకాలు

## -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 19, (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుదవారం మండలం రంగరాయగూడెం, ఇప్పగూడెం గ్రామాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. రంగరాయగూడెం గ్రామంలో 33.48 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు, మహిళా భవనం, ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంతో పాటు 8మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఇప్పగూడెం గ్రామంలో కోటి 10లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం, కోటి 23లక్షల కూడా నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన, 40మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. రంగరాయగూడెం గ్రామంలో కోటి 50లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ భవనానికి 20లక్షలు, రంగరాయగూడెం నుండి కాషాగూడెం వరకు రోడ్డు నిర్మాణానికి అతి త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పగూడెం గ్రామం రాజకీయ చైతన్యం కలిగిన గ్రామమని అన్నారు. ఇప్పగూడెం గ్రామానికి మొదటి విడతలో 54ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పుడు మళ్ళీ 49మందికి మంజూరు పత్రాలను పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ రెండున్నర ఏళ్ల కాలంలో 4కోట్ల 70లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, కోటి 10లక్షలతో సిసి రోడ్లు, కోటి 23లక్షల కూడా నిధులతో మరో సిసి రోడ్డు నిర్మాణం మొత్తం దాదాపు 7కోట్ల అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు. రానున్న రెండేళ్లలో మరో 5కోట్ల నిధులు ఇప్పగూడెం గ్రామ అభివృద్ధికి కేటాయిస్తానని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో ముదిరాజ్, ఎస్సి కమ్యూనిటీ హాళ్లకు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లు పంచాయతీ రాజ్, హౌసింగ్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాభ్యాసం చేయించిన సర్పంచ్ మాడావి ఆనంద్ రావ్



గాదిగూడ,జూన్ 19(విజన్ ఆంధ్ర):బడిబాట కార్యక్రమంలో బాగంగా శుక్రవారం మండలంలోని లోకారి(బి) ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు గ్రామ సర్పంచ్ మాడావి తనాజీ సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఒకటో తరగతిలో నూతనంగా పదిమంది విద్యార్థులు నమోదు ఆయ్యారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని గ్రామ సర్పంచ్ కోరారు.అనంతరం బడిబాట చివరి రోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ పటేల్ రూపుదేవ్, ప్రాధనోపాధ్యాయులు వెట్టి జాకు,ఉప సర్పంచ్ సత్యపాల్,పాఠశాల చేర్మెన్ కాలే రత్నమాల, పంచాయతీ కార్యదర్శి మాడావి ఆనంద్,వార్డ్ మెంబర్ సభ్యులు జ్యోతిరం,అంగన్వాడీ టీచర్లు,జైశ్రీ,అమ్మ ఆదర్శ పాఠశాల చేర్మెన్ రత్నమాల,తల్లితండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడిపై అడా ప్రాజెక్టు అధికారులతో మున్సిపల్ బృందం భేటీ

## - రోజూ 4-5 ఎంఎల్‌డీ నీటి సరఫరా చేస్తాం: మిషన్ భగీరథ అధికారులు



బెల్లంపల్లి, జూన్ 19 విజన్ ఆంధ్ర : పట్టణంలో నెలకొన్న తాగునీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి, కౌన్సిలర్లు, అధికారులు ఆసిఫాబాద్ జిల్లాలోని అడా ప్రాజెక్టును సందర్శించారు. మిషన్ భగీరథ ఎస్ఈ, డీఈ, ఈఈ అధికారులతో సమావేశమై నీటి సరఫరా సమస్యపై చర్చించారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ అడా ప్రాజెక్టు నుంచి బెల్లంపల్లి పట్టణానికి ప్రతిరోజూ నీరు సరఫరా కావాల్సి ఉండగా ప్రస్తుతం పది రోజులకు ఒకసారి మాత్రమే అందుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పట్టణ అవసరాలకు అనుగుణంగా రోజుకు 6 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేయాలని అధికారులను కోరారు. దీనికి స్పందించిన మిషన్ భగీరథ అధికారులు బెల్లంపల్లి పట్టణానికి ప్రతిరోజూ 4 నుంచి 5 ఎంఎల్‌డీలకు తగ్గకుండా నీటి సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# జియో నెట్ వర్క్ వినియోగదారులకు సిగ్నల్ లేక చుక్కలు

జన్నారం, జూన్ 19 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలంలోని జియో నెట్ వర్క్ వినియోగదారుల కు జియో యాజమాన్యం సరైన సిగ్నల్ అందించలే కుండా చుక్కలు చూపిస్తుంది. నెట్ వర్క్ సామ్రాజ్యంలో మేమే నెంబర్ వన్ మేము అందిచే సేవలు ఏ నెట్ వర్క్ అందించలేరని గొప్పలు చెప్పుకునే జియో నెట్ వర్క్ దేశవ్యాప్తంగా ఎలా సేవలు అం దిస్తుందో కానీ జన్నారం మండలంలో మాత్రం జియోలు నమ్ముకున్నందుకు మంచి పాఠం నేర్పు తుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తంచేశా రు. కేవలం స్కిముల పేరిట ప్రజల నుండి డబ్బు లు గుంజడం తప్ప నెట్ వర్క్ సరిగా అందిచడం లేదని ఎన్ని రూపాయల ప్లాన్ వేసుకున్న కాని నెట్ సిగ్నల్ మాత్రం 10 నుండి 20 వరకు దాటదని అం టున్నారు. ఈ విషయంలో ఎవరైనా సిబ్బందిని ప్ర శ్నిస్తే సరైన సమాదానం లేకపోగా నెట్ వర్క్ సేవ లు ఇదే విదంగా ఉన్నాయి మేము ఏమి చేయలేం అంటూ మీకు ఇష్టమైతే కనెక్షన్ ఉంచుకోండి లేకపో తే లేదు అంటున్నారని మండలంలోని జియో వినియోగదారులు ఆంటున్నారు. ఇప్పటికైనా జియో యాజమాన్యం ఈ సమస్యపై అలోచించి మండ లంలోని జియో యూజర్లకు నష్టం జరుగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలు

## - రాహుల్ గాంధీ కి నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

## - కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఉట్నూర్, జూన్ 19 (విజన్ ఆంధ్ర) : ఉట్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న పరిణామాల పట్ల పార్లమెంట్ లో అహర్నిశలు ఆయన కొట్లాడుతున్న తీరు మనం రోజు మీడియాలో, పత్రికల్లో చూస్తున్నాం అని, ఆయన పుట్టినరోజు సందర్భంగా రాహుల్ గాంధీ కి భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని ఇంకా దేశ రక్షణకు, ప్రజల సమస్యల పై ఆయనకు అండగా మనం నిలవాలన్నారు. ఖానాపూర్ నియోజకవర్గం నాయకులు, ప్రజల తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జాడీ లో అమ్మ మాట అంగన్వాడీ బాట...

బోధన్, జూన్ 19(విజన్ ఆంధ్ర) : బోధన్ డివిజన్ సాలూర మండలంలోని జాడి జమాల్పూర్ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసము చేసి ర్యాలీ చేపట్టారు. అనంతరం చిన్నారులకు యూనిఫామ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోగినేని జ్యోతి, సూపర్వైజర్ గంగావేణి, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, అంగన్వాడి టీచర్ చంద్రకళ, ఏఎన్ఎం, ఆశా, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



## సామూహిక అక్షరాభ్యాసం

దౌల్తాబాద్ జూన్ 19 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని ప్రాథమిక పాఠశాల గోకఫసల్ వాద్ లో నూతనంగా 1 వ తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు "సామూహిక అక్షరాభ్యాస" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ సోందే మల్లమ్మ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు అందించడం జరుగుతుంది. కావున గ్రామంలోని అందరూ తల్లితండ్రులు మీ యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మీ పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రత్నం, గ్రామ ఉప సర్పంచ్ చంద్రప్ప, యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డి శ్రీనివాస్,మహిపాల్ మరియు ఉపాధ్యాయులు వీరన్న, భువనేశ్వరి,దశరథ్ , ఆనంద్ కుమార్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మర్పల్లి మండలానికి నూతన

– అభివృద్ధి దిశగా అడుగులు..

–బాధ్యతలు స్వీకరించిన శాంత



మర్పల్లి, జూన్ 19 (విజన్ ఆంధ్ర): మర్పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి (ఎంపీడీఓ)గా శాంత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు వికారాబాద్ మండలంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన ఆమెకు పదోన్నతి లభించడంతో పై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీఓ శాంతకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని శాంత పేర్కొన్నారు. మండలంలోని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు.

## చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం

కుల్కచర్ల, జూన్, 19 ( విజన్ ఆంధ్ర): చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పీరంపల్లి సర్పంచి వెంకటయ్య తెలిపారు. కుల్కచర్ల మండలం పీరంపల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల చైర్మన్ లలిత ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అందరి సహకారం అవసరం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, ఏకరూప దుస్తులు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఏఐ ఆధారిత బోధనను అందిస్తున్నారని చెప్పారు. అందుకే తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సత్యనారాయణ, రాజు, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జంగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## రత్నపురి టెక్నాలజీ సమస్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

హత్నూర, జూన్ 19 విజన్ ఆంధ్ర : మండల పరిధిలో తుర్కల్ ఖానాపూర్ గ్రామ శివారులో గల రత్నపురి సమస్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రత్నపురి సంస్థలు 2026 జూన్ 20 (శనివారం) ఉదయం రత్నపురి సంస్థల గ్రౌండ్‌లో ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రఘు మాట్లాడుతూ జూన్ 21 (ఆదివారం) సెలవు దినం కావడంతో ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రత్నపురి సంస్థల డైరెక్టర్ కల్నల్ డాక్టర్ వి.ఆర్.ఆర్. దాట్ల ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రత్నపురి విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీమతి ఆశా, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఎన్. యాదగిరి, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు రత్నపురి సంస్థలకు చెందిన సుమారు 1000 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

ఈ సందర్భంగా యోగా యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు సామూహిక యోగా సాధన నిర్వహించబడుతుంది. విద్యార్థులు, సిబ్బంది అందరూ సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రఘు కోరారు.

## బడి బాట కార్యక్రమం

### కార్యక్రమంలో పాల్గొన్న మంచినీళ్ల పల్లి ప్రధాన ఉపాధ్యాయులు



కుమ్మరిపల్లి ( విజన్ ఆంధ్ర): జూన్ 19 మల్లంపల్లి మండలంలోని మంచినీళ్లపల్లి, కుమ్మరిపల్లి గ్రామాల్లో మంచినీళ్లపల్లి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దిలీప్.వి ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి సి.డి.పి.ఓ. శిరీష, సూపర్వైజర్ కమరున్నీస పాల్గొని బడి ఈడు పిల్లల ఇంటింటికి వెళ్ళి తల్లిదండ్రులను కలిసి పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరడం జరిగింది. ప్రీ ప్రైమరీ విద్యతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను, పౌష్టికమైన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తున్నందున ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని తల్లిదండ్రులు పిల్లల చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సర్వతోముఖ సమగ్ర అభివృద్ధి సాధించడానికి కృషి ఉపాధ్యాయులు కృషి చేస్తారని తెలిపారు. అంగన్వాడి పూర్తి కాగానే విధిగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం ద్వారా మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం సమాజం యొక్క బాధ్యత కూడా అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉమాశంకర్, అంగన్వాడి టీచర్స్ ప్రియాంక, రజిత విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిస్వార్థంగా సేవలందించాలి : ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 19, (విజన్ ఆంధ్ర) : ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవలందించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలో నియోజకవర్గ పరిధి గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు 13 కోట్ల విలువైన ఈజీఎస్ మరియు ఎస్డీఎఫ్ నిధుల మంజూరు పత్రాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులకు పంపిణి చేశారు. 74 గ్రామాలలో 103పనులకు 8కోట్ల 55లక్షల విలువైన ప్రొసీడింగ్స్ మరియు 87మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 4కోట్ల 35లక్షల విలువైన సాంక్షన్ ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్ లకు ఎలాంటి ఇబ్బందులు, అవినీతికి ఆస్కారం ఉండవద్దని తానే స్వయంగా పనులు మంజూరు చేయించినట్లు తెలిపారు. మంజూరు అయిన పనులను ఎక్కడ అవినీతికి అవకాశం ఇవ్వకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సర్పంచులు అయిన బాధ్యతగా, జవాబుదారితనంగా పని చేయాలని అన్నారు. మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, ఇప్పుడు రెండో విడతలో 2000వేల ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొదటి స్థానంలో రాష్ట్రంలో 3వ స్థానంలో ఉన్నామని తెలిపారు. మెదటి విడత ఇందిరమ్మ ఇండ్లను 100శాతం పూర్తి చేసిన వారికే రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని స్పష్టం చేశారు. గ్రామాల్లో మంజూరైన గ్రామ పంచాయతీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడీ, మహిళా సమాఖ్య భవనాలు, కమ్యూనిటీ హాల్లు, సిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించాలని అన్నారు. గ్రామానికి మంజూరైన పనులన్నింటిని పూర్తి చేస్తే ఆ గ్రామానికి అదనంగా మరో 10లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, హన్మకొండ, జనగామ జిల్లాల హౌసింగ్ పిడిలు, ఎంపిడివోలు, అధికారులు, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కొడవటంచ దేవస్థానం ఈవోగా బిల్లా శ్రీనివాస్..




భూపాలపల్లి జిల్లా రేగొండ జూన్ 19 (విజన్ ఆంధ్ర ): రేగొండ మండలంలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవోగా పిల్ల శ్రీనివాస్ బాధ్యతలు శుక్రవారం తీసుకున్నారు. తెలంగాణ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు నూతన కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికే ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పూజారులు బుచ్చమాచార్యులు శ్రీనివాసచార్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భూమి కోసం గిరిజనుల న్యాయ పోరాటం..

**- హక్కులు అడిగితే ముఠాల ముద్ర.. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులపై పెరుగుతున్న ఒత్తిడి...**

**- ఏజెన్సీ చట్టాల నిర్వీర్యం.. గిరిజనుల హక్కులపై పడగనీడ!**

**- వ్యవస్థాగత లోపాలను కప్పిపుచ్చుతూ గిరిజనులపైనే అపనిందలా..?**

**- పోరాడి సాధించుకుంటున్న హక్కులపై కుట్రలుఅమలుకు నోచని 1/70 చట్టం..భూములను కాపాడుకునేందుకు ఆరాటం..**

**- ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో భూ హక్కుల పరిరక్షణ ప్రశ్నార్థకం -- చట్టాల అమలులో నిర్లక్ష్యంతో పెరుగుతున్న గిరిజనుల ఆందోళన..**




జూన్ 19 (విజన్ ఆంధ్ర) : తరతరాలుగా అడవిని నమ్ముకుని, ప్రకృతిని పూజిస్తూ జీవిస్తున్న గిరిజనుల హక్కులకు కాలం చెల్లుతోందా? రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక రక్షణలు, ఏజెన్సీ చట్టాలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయా? అంటే ప్రస్తుత పరిస్థితులు అవుననే సమాధానం ఇస్తున్నాయి. ఐదో షెడ్యూల్ ప్రాంతాలలో గిరిజనుల భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన 'లాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్ (రూ=) 1/70 చట్టం' క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు కావడం లేదు. అనేక దశాబ్దాలుగా తమ పూర్వీకుల నుంచి సంక్రమించిన సాగు భూములకు హక్కు పత్రాలు లేవనే సాకుతో ఆదివాసీలను వేధింపులకు గురిచేస్తున్న ఉదంతాలు నిత్యకృత్యమయ్యాయి.

**హక్కుల అవగాహనపై అణచివేత ధోరణి**

ప్రస్తుత తరుణంలో గిరిజన ప్రజలు విద్యావంతులై, తమకు రాజ్యాంగం కల్పించిన చట్టాల పట్ల అవగాహన పెంచుకుంటున్నారు. చట్టం పరిధిలోనే ఉంటూ తమ హక్కులను కాపాడుకోవడానికి, భూములను రక్షించుకోవడానికి శాంతియుతంగా పోరాటాలు సాగిస్తున్నారు. అయితే, గిరిజనులు ఇలా చైతన్యవంతులు కావడం జీర్ణించుకోలేని కొంతమంది స్వార్థపరులు, కొందరు అధికారగణంతో చేతులు కలిపి గిరిజనుల పోరాటాలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. తాము సాగు చేసుకుంటున్న భూమికి సరైన ఆధారాలు చూపాలని కోరుతూ చట్టబద్ధంగా ముందుకు సాగుతున్న అమాయక గిరిజనులను 'ముఠాలు'గా, 'వసూలుదారులు'గా చిత్రీకరిస్తూ కొన్ని చోట్ల దుష్ప్రచారం సాగించడం అత్యంత విచారకరం.

**తప్పుడు ప్రచారాల వెనుక అసలు దందా**

ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు తమ చట్టబద్ధమైన హక్కుల కోసం రెవెన్యూ అధికారులను ఆశ్రయించడం, 1970 కంటే ముందు నాటి రికార్డులను పరిశీలించాలని కోరడం వారి ప్రాథమిక హక్కు. కానీ, గిరిజనులు చట్టాల వైపు రాకుండా భయభ్రాంతులకు గురిచేయాలనే దురుద్దేశంతో కొందరు వ్యక్తులు వ్యవస్థలను వాడుకుంటున్నారు. వాస్తవాలను మరుగున పడేసి, గిరిజనుల చైతన్యాన్ని అణచివేయడానికి పత్రికా ప్రకటనలను కూడా అస్త్రాలుగా మలుచుకుంటున్నారు. ఎక్కడో జరిగే ఒకటి రెండు వివాదాలను సాకుగా చూపి, మొత్తం గిరిజన సమాజం చట్టాలను దుర్వినియోగం చేస్తోందనే అపవాదు వేయడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**తక్షణమే సమగ్ర విచారణ జరపాలి**

ఏజెన్సీ చట్టాల ప్రకారం 1970 కంటే ముందు ఉన్న భూముల స్థితిగతులపై పూర్తి పారదర్శకంగా విచారణ జరపాల్సిన బాధ్యత రెవెన్యూ యంత్రాంగంపై ఉంది. గిరిజనుల హక్కులకు భంగం కలగకుండా, నిజమైన సాగుదారులకు అన్యాయం జరగకుండా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. గిరిజన చట్టాలపై తప్పుడు ప్రచారాలు చేస్తూ, వారిని పోరాటాల నుంచి వెనక్కి నెట్టాలని చూసే శక్తులపై గిరిజన సంఘాలు మండిపడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి ఏజెన్సీ ప్రాంతాల భూ సర్వేలను పారదర్శకంగా నిర్వహించి, ఆదివాసీల న్యాయమైన హక్కులను కాపాడాలని సర్వత్రా డిమాండ్ వ్యక్తమవుతోంది.

# తల్లితండ్రుల ఆకలి తీర్చేందుకు కన్న కూతురు చిన్న వయసులోనే కిలోమీటర్ కాలినడక

**- చదువుపై అవగాహన లేక పొలం బాట పట్టిన గిరిజన విద్యార్థి**



గాదిగూడ,19 (విజన్ ఆంధ్ర) : ఆదివాసీ కొలాం తెగ (విశేష హాని కలిగే అవకాశం ఉన్న గిరిజన తెగ - పీవీటిజీ) పిల్లల జీవితాలు అడవి, వ్యవసాయం చుట్టూనే తిరుగుతాయి. అదిలాబాద్ జిల్లాల్లోని మారుమూల ప్రాంతాల్లో ఆదివాసీ గోండు కొలాం గూడేలు ఉన్నాయి. చిన్న వయస్సులోనే శ్రమ వ్యవసాయ సీజన్లో తల్లిదండ్రులు పొలాలకు వెళ్ళినప్పుడు చిన్న పిల్లలు(ముఖ్యంగా ఆడపిల్లలు) తమకంటే చిన్న తోబుట్టువులను చూసుకోవాల్సిన బాధ్యతను మోయాల్సి వస్తుంది. శుక్రవారం గాదిగూడ మండలంలోని అర్జుని కొలం జంగుగూడ కు చెందిన ఆదివాసీ కొలం(పీవీటిజీ)పిల్లలు వ్యవసాయ బాట పట్టారు. ఒక్క వైపు విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్నా నాణ్యమైన విద్య సదుపాయాలపై తల్లితండ్రులకు అవగాహనా కల్పించాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు సూచించినప్పటికి కూడా ఉన్నత మండల విద్యాశాఖ అధికారులు గిరిజన విద్యార్థుల తల్లితండ్రులకు ఏలాంటి అవగాహన కల్పించకపోవడంతో ఆదివాసీ కొలం పిల్లలు పొలం పనులకు వెళ్తున్నారని ఆదివాసీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మాత్రం విద్యాశాఖ అధికారుల నిర్లక్యం వలనే మా పిల్లలకు నాణ్యమైన విద్య అందాతలేక పోతున్నారు. మండల విద్యాశాఖ అధికారులు గత నెల నుంచి పేరుకే ప్రొపెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాలు చేస్తున్నారు. ఇప్పటికే మారుమూల ప్రాంతమైన గాదిగూడ మండల ఆదివాసీ పిల్లలు తమ చదుకున్న పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసి పై తరగతికి సీట్లు దొరకక అలానే మిగిలి ఉన్నారు. ఆరో తరగతి సిట్ల కోసం గురుకుల ప్రవేశ పరీక్షలు రాసిన ఫలితం లేకుండా పోయింది. మంచి చదువులు చదుకోవాలని పిల్లల తల్లితండ్రులు ప్రతి సోమవారం ఐటీడీఏ చుట్టు తిరిగి తిరిగి అలిసిపోతున్నారు తప్ప పిల్లలకు ఎక్కడ వేయాల్లో అర్థం కాని పరిస్థిల్లో ఒక్క వైపు వ్యవసాయ పనులకు విత్తనాలు నాటే సమయం మరో వైపు పిల్లలకు మంచి బడిలో వేయాలని తపన్నతో ఉన్నారు. ఆదివాసీ కొలం గిరిజనుల పిల్లల అభ్యసన ఫలితల మోదుగుదలకు కృషి చేయడంలో దిగజారి పోతున్నారని మండిపడ్డారు. పాఠశాలలు అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలల్లో గిరిజన పిల్లలు బాల కార్మికులుగా మారే పరిస్థితులు కూడా ఎక్కువ ఉన్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు,అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఈ కొలాం పిల్లలకు విద్య పౌష్టికాహారం అందించే ప్రయత్నాలు జరుగుతున్నా ఆదివాసీ పిల్లలకు విద్యపై అవగాహన కల్పించకపోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. సాంప్రదాయ వ్యవసాయాన్ని కాపాడుకుంటూనే కొలాం తెగ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకోవలేక పోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత విద్యాశాఖ అధికారులు కొలం (పీవీటిజీ ) పిల్లల తల్లితండ్రులకు నాణ్యమైన విద్య పై అవగాహన కల్పించి ఆదివాసీ గూడలలోని పాఠశాలల ప్రతిష్టను మరింత పెంచేదుకు పనిచేయాలని కోరారు.

# చెట్ల కొమ్మల తొలగింపు పనుల కోసం నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**- గణేష్‌నగర్, ద్వారకానగర్ ఫీడర్ల పరిధిలో పలు కాలనీలకు అంతరాయం**

**- వినియోగదారులు సహకరించాలని టీఎస్ఎస్‌పీడీసీఎల్ విజ్ఞప్తి**

కుత్బుల్లాపూర్, జూన్ 19 (విజన్ ఆంధ్ర): విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు (ట్రీ ట్రిమ్మింగ్) పనులను చేపట్టనున్న నేపథ్యంలో శనివారం (జూన్ 20) పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు టీఎస్ఎస్‌పీడీసీఎల్ అధికారులు తెలిపారు. హెచ్ఎంటీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ గణేష్‌నగర్ ఫీడర్ నుంచి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ఈ మేరకు చెరుకుపల్లి, కల్పనా సొసైటీ, పద్మానగర్ ఫేజ్-1, ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాలు ప్రభావితమవుతాయి అని తెలిపారు. అలాగే 11 కేవీ ద్వారకానగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ సమయంలో ద్వారకానగర్, డీఈఈ నగర్, ప్రసూన నగర్, మాణిక్య నగర్, అంబేద్కర్ నగర్, ఎన్‌వీవీ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని తెలియజేశారు. అత్యవసర నిర్వహణ, భద్రతా చర్యలలో భాగంగా ఈ పనులు చేపడుతున్నందున వినియోగదారులు సహకరించి అసౌకర్యాన్ని సహనంతో స్వీకరించాలని కుత్బుల్లాపూర్ విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ) విజ్ఞప్తి చేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్**

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 19, (విజన్ ఆంధ్ర) : రానున్న వర్షాకాల సీజన్ లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని 13 వ వార్డులో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్మన్ వార్డు ప్రజల సమస్యలు తెలుసుకొని దశల వారిగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మన వ్యక్తిగత పరిశుభ్రతతో పాటుగా మన చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు తాటికొండ యాదగిరి, సింగపురం వెంకటయ్య, సింగపురం ఎల్లయ్య, చింత జోసెఫ్, గద్దల యాదగిరి, మారపాక ప్రశాంత్, మేడ యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.



# బిఎల్ ఓ లు,బి ఎల్ ఏ లకు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై శిక్షణ

మధిర,జూన్18(విజన్ఆంధ్ర)రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఓటర్ల జాబితాను పకడ్బందీగా సిద్ధం చేసేందుకు ఎన్నికల కమిషన్ చేపట్టిన 'ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్' (సర్ ) ప్రక్రియలో భాగంగా, బూత్ లెవల్ ఆఫీసర్లు (బి ఎల్ ఓ లు) మరియు బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు పాల్గొని, ఓటర్ల జాబితా సవరణలో పాటించాల్సిన నిబంధనలు మరియు సాంకేతిక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

# రైతు సంక్షేమానికి మోడీ ప్రభుత్వం అండ

- మున్నూరు శ్రీకాంత్
- నేడు రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ 23వ విడత నిధులు

చేవెళ్ల, జూన్ 19 (విజన్ ఆంధ్ర) : రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని బీజేపీ చేవెళ్ల మండల అధ్యక్షుడు మున్నూరు శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఆయన 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 23వ విడత ఆర్థిక సహాయాన్ని జూన్ 20న (నేడు) రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నట్లు తెలిపారు. గత పదేళ్లుగా ఎలాంటి ఆలస్యం, ఎగవేతలు లేకుండా రైతులకు సకాలంలో నిధులు అందిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ విడత నిధులతో దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు లబ్ధి పొందనున్నారని చెప్పారు. రైతుల ఆదాయ వృద్ధి, వ్యవసాయ వ్యయాల తగ్గింపు, వ్యవసాయ రంగ బలోపేతానికి పీఎం కిసాన్ పథకం కీలకంగా నిలుస్తోందన్నారు. రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు రైతాంగానికి మరింత భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. చేవెళ్ల మండల రైతుల తరపున ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు అంగన్వాడీ పాఠశాల తొలిమెట్టు

- చిన్నారులను అంగన్వాడీ పాఠశాలలో చేర్పించాలి
- అంతిరెడ్డిగూడ సర్పంచ్ గడ్డల మంజుల యాదగిరి
- విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లు అందజేత



నందిగామ:జూన్ 19(విజన్ ఆంధ్ర న్యూస్): విద్యార్థుల భవిష్యత్తుకు అంగన్వాడి పాఠశాలలు తొలి మెట్టుగా నిలుస్తాయని అంతిరెడ్డిగూడ సర్పంచ్ గడ్డల మంజుల యాదగిరి అన్నారు. జంగోనిగూడ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమానికి సర్పంచ్ మంజుల యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించారు.అనంతరం విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల యాదగిరి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు మంచి పౌష్టికాహారంతో పాటు ఒత్తిడి లేకుండా ఆటలు పాటలతో విద్యను నేర్పించడం జరుగుతుందని,గ్రామంలోని చిన్నారులను తప్పనిసరిగా అంగన్వాడి పాఠశాలలో చేర్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలని సర్పంచ్ ను కోరగా సానుకూలంగా స్పందించిన సర్పంచ్ అన్ని వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగ మల్లేష్,వార్డుసభ్యులు జంగ సత్యమ్మ,బీజూర్ల శోభ,పంచాయతీ కార్యదర్శి యాదయ్య,అంగన్వాడీ టీచర్లు సోని,ఆశ మంజుల గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

భూపాలపల్లి జిల్లాలో జూన్ 19 (విజన్ ఆంధ్ర )జిల్లాలో డెంగ్యూ మలేరియా లాంటి వాటిని నియంత్రించే వరకు సమిష్టిగా అధికారులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ పేర్కొన్నారు ,గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ కలెక్టరేట్ ఐడిఓసి కార్యాలయంలోని మీటింగ్ హాల్లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లాలో డెంగ్యూ మలేరియా ఫైలేరియా వ్యాధులను నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు ,ముఖ్యంగా దోమల నివారణ కు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మునిసిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని పరిసరాల పరిశుభ్రత, నిల్వ నీటి తొలగింపు ,యాంటీ లార్వా చర్యలు, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ను మరింత సమర్థవంతంగా అమలు చేసి ప్రతి ఇంటికి ఓఆర్ఎస్, జింక్ టాబ్లెట్లు వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు .ఈ నెల 28 ,29 ,30 తేదీలలో నిర్వహించుచున్న పల్స్ పోలియో ప్రోగ్రామ్ను విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ,ఒక్క చిన్నారి పోలియో చుక్కలు మిస్ కాకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జూలై 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమానికి సంబంధించి పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో సమన్వయం చేసుకొని అర్హులైన పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు మాత శిశు ఆరోగ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని గర్భిణీల ఎర్లీ రిజిస్ట్రేషన్, కనీసం నాలుగు ఏఎన్సీ చెకప్స్ హైరిస్ ప్రెగ్నెన్సీ లను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగరాణి, మెడికల్ ఆఫీసర్లు ,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్, సూపర్వైజర్లు ,ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

కల్వకుర్తి జూన్ 19 (విజన్ ఆంధ్ర): భారత రాజకీయాల్లో ప్రజల ఆశాకిరణంగా, యువతకు స్ఫూర్తిగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కల్వకుర్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి శాసనసభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి కేక్ను కట్ చేసి నాయకులు, కార్యకర్తల మధ్య వేడుకలను ప్రారంభించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రాహుల్ గాంధీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కలిసి మిఠాయిలు పంచుకుని ఆనందోత్సాహాల మధ్య జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

# నేరేడు పండ్లు మనల్ని ఏమి హెచ్చరిస్తున్నాయి?

రేగొండ జూన్ 18 విజన్ ఆంధ్ర ) : ఈ ఏడాది మార్కెట్లలో నేను గత ముప్పై సంవత్సరాల్లో ఎప్పుడూ చూడనంతగా నేరేడు పండ్లు కనిపిస్తున్నాయి.

చెట్ల నుంచి పండ్లు అక్షరాలా కురుస్తున్నాయి. గత సంవత్సరం కొద్దిపాటి పండ్లు మాత్రమే కాసిన చెట్లు కూడా ఈసారి విపరీతంగా పండ్లు కాస్తున్నాయి. ఇప్పటికే ఎక్కువ పండ్లు కాసే చెట్లు అయితే మరింత భారీగా పండ్లను రాలుస్తున్నాయి.

అసలు ఇలా ఎందుకు జరుగుతోంది?

మా అమ్మమ్మ ఒక మాట చెప్పేది:

"వేసవిలో నేరేడు చెట్లు ఇంతగా పండ్లు రాలిస్తే, ఆ సంవత్సరం కరువు వచ్చే అవకాశాలు ఎక్కువ."

ఆశ్చర్యకరంగా, శాస్త్రం కూడా ఈ సంప్రదాయ జ్ఞానాన్ని చాలావరకు సమర్థిస్తుంది. వృక్ష శాస్త్రంలో ఈ పరిస్థితిని "మాస్టింగ్ (మీఠ్అఇస్ర)" లేదా "స్ట్రెస్ ఫ్రూటింగ్ (రేతీపంం ఖీతీబఱఅస్ర)" అంటారు.

అంటే, చెట్టు తన మనుగడకన్నా ఎక్కువగా పండ్లు, విత్తనాలు ఉత్పత్తి చేయడంపై దృష్టి పెట్టే పరిస్థితి. దీనిని లికొందరు "సూసైడ్ ఫ్రూటింగ్" లేదా "బంపర్ క్రాప్" అని కూడా పిలుస్తారు.లి

1. జాతి మనుగడ కోసం ప్రకృతి ప్రయత్నం

చెట్టు భూగర్భ జలాలు తగ్గుతున్నాయని లేదా వాతావరణంలో పెద్ద మార్పులు రాబోతున్నాయని గుర్తించినప్పుడు, అది ఒక రక్షణ చర్యలోకి వెళుతుంది. "నేను భవిష్యత్తులో బతకలేకపోవచ్చు" అని చెట్టు భావించినట్లుగా, తన శక్తినంతా విత్తనాలు (పండ్లు) ఉత్పత్తి చేయడంలో పెట్టుబడి పెడుతుంది. తద్వారా తన జాతి కొనసాగుతుందని ప్రకృతి నిర్ధారిస్తుంది.

2. కొత్త పెరుగుదలను తగ్గించడం

ఇలాంటి సంవత్సరాల్లో చెట్లు కొత్త కొమ్మలు, చిగుర్లు తక్కువగా వేయవచ్చు లేదా పూర్తిగా ఆపేయవచ్చు.

ఎందుకంటే కొత్త ఆకులు, కొమ్మలు పెరగడానికి ఎక్కువ నీరు, పోషకాలు అవసరం. అందుకే చెట్టు తన శక్తిని ఆదా చేసి, ఎక్కువ పండ్లు కాయించడంపైనే దృష్టి పెడుతుంది.

దీని వల్లే గత సంవత్సరం తక్కువ పండ్లు కాసిన చెట్లు కూడా ఈసారి పండ్లతో నిండిపోతాయి.

3. అమ్మమ్మ మాట వెనుక ఉన్న శాస్త్రం

అమ్మమ్మల పరిశీలనలు చాలాసార్లు ప్రకృతిని దగ్గరగా గమనించడం వల్ల వచ్చినవే. నేరేడు చెట్లకు చాలా లోతుగా వెళ్లే వేర్లు ఉంటాయి. భూగర్భ జలమట్టం బాగా తగ్గినప్పుడే ఆ వేర్లకు నీటి కొరత అనిపిస్తుంది. ఈ నీటి ఒత్తిడి చెట్టుకు ఒక హెచ్చరిక సంకేతంగా పనిచేస్తుంది. అందువల్ల వేసవిలో నేరేడు చెట్లు అసాధారణంగా ఎక్కువ పండ్లు కాయించి రాలిస్తే, అది రాబోయే ఎండలు లేదా నీటి కొరతకు ప్రకృతి ఇచ్చే సూచన కావచ్చు.

నేరేడు చెట్టు ఆత్మహత్య చేసుకోవడం లేదు. తన తరువాతి తరాలు బతికేలా విత్తనాల రూపంలో ఎక్కువ సంతానాన్ని సృష్టించేందుకు చివరి వరకు ప్రయత్నిస్తోంది.

ప్రకృతి చక్రం నిజంగా అద్భుతమైనది. మన పెద్దలు తరతరాలుగా గమనించి చెప్పిన విషయాలు, ఆధునిక శాస్త్రం చెప్పే విషయాలతో చాలాసార్లు సరిపోతుంటాయి.

కాబట్టి ఈ ఏడాది నేరేడు పండ్ల సమృద్ధిని ఆనందించండి. కానీ ప్రకృతి ఇస్తున్న ఈ హెచ్చరికను కూడా గమనించండి.

నీటిని పొదుపుగా వాడండి. ప్రకృతి వనరులను బాధ్యతగా వినియోగించండి. అదే భవిష్యత్ తరాలకు మనం ఇవ్వగలిగే గొప్ప బహుమతి.



# వి డెంటల్ కేర్ హాస్పటల్‌ను ప్రారంభించిన సర్పంచ్

జన్నారం, జూన్ 19 (విజన్ ఆంధ్ర) : వి డెంటల్ కేర్ మల్టిస్పెషలిటి హాస్పిటల్ ను సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ప్రారంభించారు. జన్నారం మండ లకేంద్రంలోని మేదరివాడలో అదే విధికి చెందిన కూడల శ్రీనివాసరావు- స్వర్ణలత దంపతుల కు మారుడు ఎండీఎస్ డాక్టర్. కూడల వెంకట్రామన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఏర్పాటుచేసిన వి-డెంటల్ కేర్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ను గ్రామ సర్పంచి జక్కు సుష్మ భూమేష్ ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో పోనకల్ మాజీ స ర్పంచ్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు జ క్కు భూమేష్, ఎంఈఓ బాణావత్ రాజేందర్, ఉప సర్పంచ్ అప్పాల జలపతి, హనుమంతరావు, కొం డపెల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో తనిఖీలు

భూపాలపల్లి జిల్లా జూన్ 19 (విజన్ ఆంధ్ర ) జిల్లాలో ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో బుధవారం గురువారం శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు కలెక్టర్ రాహుల్ శర్మ గారి ఆదేశాలతో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ ,డాక్టర్ శ్రీదేవి ,డాక్టర్ దేవేందర్, డెమో శ్రీదేవి తనిఖీలు చేపట్టారు కిరణ్ హాస్పిటల్, యోదా హాస్పిటల్, మేద హాస్పిటల్ ,స్మార్ట్ కేర్ ,శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్, ప్రధాన్ హాస్పిటల్, తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా హాస్పటల్ వారు ఫైర్ ,పొల్యూషన్ బయోమెడికల్ వేస్ట్ ,సర్టిఫికెట్ ధరల పట్టిక మొదలగునవి తనిఖీ చేశారు ణవీడణూ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ జిల్లాలో 44 ఆసుపత్రులు రిజిస్టర్ అయి ఉన్నాయి అని తెలిపారు అన్ని ఆసుపత్రులు విధిగా తనిఖీలు నిర్వహిస్తామని తెలియజేశారు .

# పుల్కల్ సొసైటీలో డీఏపీ ఎరువుల అక్రమాలపై వ్యవసాయ శాఖ విచారణ

చౌటకూర్ జూన్ 19 (విజన్ ఆంధ్ర ): పుల్కల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ)లో తక్కువ ధరకు రైతులకు అందించాల్సిన డీఏపీ ఎరువుల పంపిణీలో అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై వ్యవసాయ శాఖ అధికారులు విచారణ చేపట్టారు.రైతుల ఆరోపణల ప్రకారం, సొసైటీ ద్వారా సామాన్య రైతులకు ఇవ్వాల్సిన సుమారు 50 డీఏపీ ఎరువుల బస్తాలను కొందరు రైతుల పేర్లపై నమోదు చేసి, వారికి తెలియకుండా సంఘం చైర్మన్ అనంతరావు కులకర్ణి తన హోదాను ఉపయోగించి తన ఇంటికి తరలించుకున్నట్లు ఆరోపించారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో వ్యవసాయ అధికారి (ఏవో) శుక్రవారం సంఘంలో విచారణ నిర్వహించి సంబంధిత వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు, రైతులు సొసైటీలో ఎరువుల పంపిణీతో పాటు ఇతర అంశాల్లో కూడా పలు అక్రమాలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విచారణ అనంతరం రైతులు చేసిన ఫిర్యాదులు,



సేకరించిన వివరాలను ఉన్నతాధికారులకు నివేదించి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ ఘటనపై రైతులు పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రైతులందరికీ,రైతు భరోసా డబ్బులుఇవ్వాలి

**- బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు**

**- ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి**

మధిర,జూన్19(విజన్ ఆంధ్ర)రైతులందరికీ రైతు భరోసా డబ్బులు వెంటనే చెల్లించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మదిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజ్ అన్నారు శు క్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూరైతుబంధు రాక రైతులు గోస పడుతున్నారని గతంలో కేసీఆర్ గారి పాలనలో రైతులకు టంచన్గా రైతు బందు వారి ఖాతాల్లో టింగ్ టింగ్ అంటూ సమయానికి వచ్చాయి అని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇవ్వటం చేతకావడం లేదని, డిప్యూటీ సీఎం బట్టికి ప్రజా సమస్యల కంటే కమిషన్ల మీద శ్రద్ధ ఎక్కువైందని రైతులపై పట్టింపు లేదని విమర్శించారు

అలాగే ఈనెల 22వ తారీఖున స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ూ×= కొరకు నియమించిన బిఎల్ఎ బూత్ లెవెల్ ఏజెంటు మరియు బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కొరకు పార్టీ నియమించిన సమన్వయకర్తల కు శిక్షణ సమావేశం ఏర్పాటు చేశామని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ తక్కెళ్ళపల్లి రవీందర్రావు సభ్యత్వ మధిర నియోజకవర్గం ఇంచార్జ్



నామ నాగేశ్వరరావు, ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు తాత మధు మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ తదితరులు పాల్గొంటారని ఈ సమావేశాన్ని కార్యకర్తలు నాయకులు అభిమానులు నియమించబడిన బిఎల్ఏ, సభ్యత్వ నమోదు సమన్వయకర్తలు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు

ఈ కార్యక్రమంలో బిక్కి కృష్ణ ప్రసాద్ పల్లపోతు వెంకటేశ్వరరావు రావూరి శ్రీనివాసరావు చిత్తారు నాగేశ్వరరావు వంకాయలపాటి నాగేశ్వరరావు రంగి శెట్టి కోటేశ్వరరావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి కౌన్సిలర్ వైవి అప్పారావు మాజీ కౌన్సిలర్ దీరావత్ మాధవి, కటికల సత్యనారాయణ రెడ్డి బొగ్గుల వీరారెడ్డి, బుర్రి బాబురావు ఐలూరి ఉ మామహేశ్వర్ రెడ్డి ఆళ్ల నాగబాబు, పరిస శ్రీనివాసరావు చీదిరాల రాంబాబు వేల్పుల శివ కుర్ర రంజిత్ అబ్బూరి రామన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

# ప్రజా ఉద్యమాల బలోపేతమే సిపిఐ పార్టీ లక్ష్యం

**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ**

గజ్వేల్, 19 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశ ప్రజల సొమ్మును ఆధాని, అంబానీలకు కట్టబెడుతూ ప్రజలను నమ్మించి గొంతు కోస్తుండగా, ప్రజా ఉద్యమాలతో మోడీకి గుణపాఠం చెబుతామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ స్పష్టం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల కౌన్సిల్ సభ్యుల రాజకీయ శిక్షణ శిబిరశీ ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీపీఐ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి బట్టు దయానంద రెడ్డి సిపిఐ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు వీర్ల ప్రకాష్ రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ ప్రారంభోపన్యాసం చేస్తూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టాక కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి దేశ సంపదను దోచిపెడుతున్నట్లు విమర్శించారు. పేదలు ఆర్థికంగా క్షణిస్తూ దుర్భర జీవితం గడుపుతుండగా, నిత్యావసర ధరలు పెంచి ప్రజలపై పెను భారం మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక, సామాజిక అసమానతలు, ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల ప్రభావం రోజురోజుకు తీవ్రతరమవుతోందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు, రైతులు, యువత, మహిళలు




ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బలమైన విప్లవ పార్టీ అవసరమని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు క్రమశిక్షణతో కూడిన పార్టీ నిర్మాణంతో పాటు ప్రజా సంఘాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. రాజకీయ అవగాహన, సిద్ధాంతపరమైన దృక్పథం, ప్రజా ఉద్యమాల అనుభవం కలిగిన నాయకత్వాన్ని తీర్చిదిద్దడంలో ఇటువంటి శిక్షణ తరగతులు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. శిక్షణ శిబిరాల్లో పార్టీ చరిత్ర, మార్క్సిస్టు భావజాలం, భారత కమ్యూనిస్టు ఉద్యమం, సమకాలీన రాజకీయ పరిస్థితులు, ప్రజా ఉద్యమాల నిర్మాణం, పార్టీ విస్తరణ, సభ్యత్వ అభివృద్ధి, ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహణ వంటి అంశాలపై సవివరంగా చర్చలు జరుగనున్నట్లు తెలిపారు. సీపీఐ సీనియర్ నాయకులు వీర్ల ప్రకాష్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవ సారి అధికారంలోకి వచ్చాక దేశంలో ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులను మార్కెట్లో అంగడి సరుకుల్లా మార్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈడీ, సీబీఐ, దర్యాప్తు సంస్థలతో బెదిరింపులకు గురిచేస్తు బిజేపీ పార్టీకి అనుకూలంగా మార్చుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఎస్ఐఆర్ పేరుతో బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించే కుట్రకు తెరలేపినట్లు మండిపడ్డారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, మెదక్ జిల్లా కార్యదర్శి ఖాలీక్, సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రెహ్మాన్, ఆనంద్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కొమ్ముల భాస్కర్, సీపీఐ నాయకులు యెడల వనేశ్, జేరిపోతుల జనార్థన్, పిల్లి రజిని, స్వర్గం రాజేశం, శివలింగు కృష్ణ, గజాభీమకర్ బన్సీలాల్, నర్సింహారెడ్డి, బోనగిరి రుపేష్, సంగెం మధు, రామగళ్ల నరేష్, ఆది రంగారెడ్డి, బొజ్జపురి రాజు, ముంజ గోపి, కర్ణాల చంద్రం, వెంకట రాములు, అశోక్, నర్సింహులు, రాజగౌడ్, మహేష్, శ్రవణ్ మహిళ సమాఖ్య నాయకులు లక్ష్మీ, పద్మ, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన సీపీఐ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ రాజకీయ శిక్షణ శిబిరాలు పార్టీ బలోపేతానికి, కార్యకర్తల్లో సిద్ధాంతపరమైన అవగాహన పెంపొందడానికి, ప్రజా ఉ ద్యమాలను మరింత విస్తృతంగా నిర్మించడానికి దోహదపడతాయని సిపిఐ పార్టీ వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## దళిత కార్మికుడు అనిల్‌పై దాడి చేసిన సూపర్వైజర్‌ను శిక్షించాలి...టీఎన్‌టీయూసీ

బెల్లంపల్లి జూన్ 19 విజన్ ఆంధ్ర : సోమగూడెం టోల్ ప్లాజా సమీపంలోని ఓ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తున్న కార్మికుడు అనిల్‌పై దాడి జరిగిన ఘటనపై టీఎన్‌టీయూసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

జూన్ 18న తనకు రావాల్సిన నెల జీతం ఇవ్వాలని కోరగా, అదే సంస్థలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్న సతీష్ అనే వ్యక్తి అనిల్ పై దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు ఆరోపించాడు. గాయపడిన అనిల్‌ను వెంటనే మంచిర్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

ఆస్పత్రికి వెళ్లిన టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. మణిరాం సింగ్, గద్దెల నారాయణ, ఎస్కే అజ్గర్ భాష తదితరులు బాధితుడిని పరామర్శించి సంఘీభావం తెలిపారు.

దళిత కార్మికుడిపై దాడికి పాల్పడిన సూపర్వైజర్ సతీష్‌పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని , డీఎస్పీ,ఎస్ఐ లను కోరినట్లు తెలిపారు.

బాధితుడికి న్యాయం చేయడంతో పాటు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పోలీసులను కోరారు.

## బీటెక్ విద్యార్థిని చదువుకు చేయూతనిచ్చిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి జూన్ 19 (విజన్ ఆంధ్ర): మాడుగుల మండలం నాగిళ్ల గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థిని వడ్డమోని పావని (తండ్రి యాదయ్య) ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేందుకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి రూ. 15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో విద్య అత్యంత కీలకమని, ప్రతిభ కలిగిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

పావని విద్యలో మరింత ప్రతిభ కనబర్చి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, నాయకులు డొక్కా లింగం, హనుమండ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీజన్మదిన వేడుకలు

మధిర,జూన్19(విజన్ఆంధ్ర)మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీజన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లుఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత మరియు రైతుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ గారు ప్రజల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలిగి మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోనాధని కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులుకర్నాటి రామారావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా, దేవిశెట్టి రంగారావు, రంగా శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలోని నాయకులు సర్పంచులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంపై రైతులకు అవగాహన..

బెల్లంపల్లి జూన్ 19 విజన్ ఆంధ్ర : కాసిపేట మండలంలోని మాల్కేపల్లి గ్రామంలో జాతీయ సహజ వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) ఆధ్వర్యంలో రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో రైతులను గుర్తించి 125 ఎకరాల్లో సహజ వ్యవసాయ క్లస్టర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సహజ వ్యవసాయం ప్రాముఖ్యత, నేల ఆరోగ్య పరిరక్షణ, జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం తయారీ, మల్చింగ్, అంతర పంటలు, పంట మార్పిడి విధానాలపై రైతులకు వివరించారు.

సహజ వ్యవసాయం ద్వారా సాగు వ్యయాలు తగ్గడంతో పాటు నేల సారవంతత పెరిగి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని సూచించారు. 60 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతే విత్తనాలు విత్తాలని, పొడి దుక్కిలో విత్తనాలు వేయవద్దని తెలిపారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు పంట మార్పిడి పద్ధతులు అవలంబించాలని, రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట్నాక రఘుపతి, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్, ఉపసర్పంచ్ జంజీరాల సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారి కె. నాగదీప్తి తదితరులు పాల్గొన్నారు.

# 4 రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు.

రేవల్లి మండలం జూన్ 19 (విజన్ ఆంధ్ర) : రేవల్లి మండల పరిధిలోని తలుపునూరు గ్రామాన్ని వనపర్తి జిల్లా నుంచి నాగర్ కర్నూల్ జిల్లాలో విలీనం చేయాలని గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగు రోజుకు చేరాయి. గ్రామానికి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం పరిపాలన సేవలు మరింత దగ్గర గా మెరుగ్గా ఉంటాయని పేర్కొంటూ గ్రామస్తులు ఆందోళన కొనసాగిస్తున్నారు. మహిళలు రైతులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ డిమాండ్ ను ప్రభుత్వశీ వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.

# గజ్వేల్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- రాముడి పేరుతో ఓట్లు.. కార్పొరేట్ల కోసం పాలన**

**- కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై నర్సారెడ్డి, ఆంక్ష రెడ్డి ఘాటు విమర్శలు**

గజ్వేల్, 19 జూన్ 2026 (విజన్ ఆంధ్ర) : దేశంలో మతాన్ని, దేవుళ్లను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ అధికారాన్ని నిలబెట్టుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి తో కలిసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం, విద్యార్థులకు పూల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడిని ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తితో ఆరాధిస్తారని, కానీ బీజేపీ మాత్రం శ్రీరాముడి పేరును ఎన్నికల రాజకీయాలకు వాడుకుంటోందని ఆరోపించారు. ప్రజల విశ్వాసాలను ఓట్లుగా మార్చుకోవడమే బీజేపీ రాజకీయ ఎజెండా గా మారిందని విమర్శించారు. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, యువత భవిష్యత్తు వంటి కీలక అంశాలను పక్కనపెట్టి భావోద్వేగ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజల కంటే కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తోందని నర్సారెడ్డి



ఆరోపించారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతోందని, పేదలు మరింత పేదలుగా మారుతున్న పరిస్థితి నెలకొందని అన్నారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత, మధ్యతరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని ఆయన పేర్కొన్నారు. ద్వేష రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా ప్రేమ, ఐక్యత, సామరస్యాన్ని చాటిచెప్పే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ పాత్రను రాహుల్ గాంధీ సమర్థవంతంగా పోషిస్తున్నారని అన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "నఫరత్ కే బజార్ మే మొహబ్బత్ కా దుకాన్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పూలను పంపిణీ చేశారు. సమాజంలో ప్రేమ, సౌభ్రాతృత్వం, ఐక్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నాయకులు తెలిపారు. రాష్ట్ర రాజకీయాలపై కూడా నర్సారెడ్డి స్పందిస్తూ.. వివిధ సర్వేల ప్రకారం గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు ప్రజలు సమాన స్థాయిలో మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరో రెండు పర్యాయాలు అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యమని, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి, హౌసింగ్ బోర్డు మాజీ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూమారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయమోహన్, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్తా పరుశురామ్, పీసీసీ కార్యదర్శి నెంటూర్ రంగారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా శేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కరుణాకర్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పాల్వంచకు గర్వకారణం అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన దీతిక శ్రీ

పాల్వంచ ప్రతినిధి జూన్ 19(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన ఎక్స్‌ట్రీమ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థిని దీతిక శ్రీ 2026లో నిర్వహించనున్న 2వ అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ కు ఎంపిక కావడం విశేషం.

అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు శిక్షణలో కఠోర సాధన చేస్తూ ప్రతిభ కనబరిచిన దీతిక శ్రీ, తన ప్రతిభతో "వండర్ కిడ్ అవార్డ్" ను కూడా"అందుకుంటాను అని తెలిపిందిఎ . దీతిక శ్రీ తల్లిదండ్రులు శ్రీనివాస్ మరియు సుమలత తమ కుమార్తె విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ కె. చంద్రశేఖర్ , సీఐ కిరణ్ దీతిక శ్రీని అభినందిస్తూ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి పాల్వంచకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అకాడమీ మాస్టర్ కోనే సూరిబాబు మాట్లాడుతూ, దీతిక శ్రీ ఎంతో కష్టపడి సాధన చేసే విద్యార్థిని అని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించే సామర్థ్యం ఉందని తెలిపారు.

## విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### - పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి



పాల్వంచ ప్రతినిధి జూన్ 19(విజన్ ఆంధ్ర) : పాత పాల్వంచ జెడ్ పి హెచ్ ఎస్. పాఠశాలను సందర్శించిన విమలాదేవి విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తద్వారా మంచి భవిష్యత్తుకు పునాదులు వేయాలని కొత్తగూడెం కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు. శుక్రవారం పాత పాల్వంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విమలాదేవి సందర్శించారు. తరగతులు ఆరంభానికి ముందు విద్యార్థులు ఉపాధ్యాయులు జరిపిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విమలాదేవి మాట్లాడుతూ పాత పాల్వంచ పాఠశాలలో చదివి ఎంతోమంది మంచి స్థాయిలో ఉన్నారని అన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు మంచి నడవడిక నేర్పాలని కొత్వాల విములదేవి అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీమతి పద్మలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇన్వెస్ట్ కడప సెంటర్ ఏర్పాటు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కడప, జూన్ 19 (విజన్ ఆంధ్ర) కడప నగరం కలెక్టరేట్లో ఏర్పాటు చేస్తున్న ఇన్వెస్ట్ కడప సెంటర్ ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి శుక్రవారం సాయంత్రం పరిశీలించి పనులను త్వరిత గతన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే ఇన్వెస్టర్లకు ప్రత్యేకమైన సూచనలు, సలహాలు, మార్గదర్శకాలను అందించేందుకు ఇన్వెస్ట్ కడప సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

# కిన్నెరసాని ప్రాజెక్ట్ వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే, కలెక్టర్

పాల్వంచ ప్రతినిధి జూన్ 19(విజన్ ఆంధ్ర) : పాల్వంచ.కిన్నెరసాని పర్యాటక ప్రాంతాన్ని ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ పరిధిలోని కిన్నెరసాని ప్రాజెక్టులో అటవీశాఖ ద్వారా రూ.45 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన మూడు ప్రత్యేక సఫారీ వాహనాలను, బటర్‌ఫ్లై పార్కును, ఫీడ్ స్టోరేజ్ షెడ్‌ను, సీసీ రోడ్డును జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సభలో ఆయన మాట్లాడారు. పర్యాటకులు అడవిలో దాదాపు 8 కిలోమీటర్ల మేర ప్రయాణించి జింకలు, వన్యప్రాణులు, పక్షులను నేరుగా చూసేలా ప్రత్యేక సఫారీ ట్రాక్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పర్యాటకులు ఈ సరికొత్త సఫారీ రైడ్, బటర్‌ఫ్లై పార్కులను సందర్శించి సరికొత్త అనుభూతిని పొందేవిధంగా అన్ని వసతులు అందుబాటులోకి తెచ్చామన్నారు. కిన్నెరసానిలోని బోటింగ్, జింకల పార్కును మరింతగా నవీకరిస్తామని చెప్పారు. క్రాస్ రోడ్డులోని హరిత హోటల్‌ను త్వరలోనే ప్రారంభించుకోబోతున్నామని, దీనికి మరిన్ని నిధులు మంజూరు చేయించి, తుదిమెరుగులు దిద్ది ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని పర్యాటక ప్రాంతాలను



మరింతగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిల్లా ఫారెస్ట్ అధికారి క్రిష్ట గౌడ్, కిన్నెరసాని సర్పంచ్ వజ్ర రామకృష్ణ, సీపీఐ నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, వై. ఎస్ గిరి, శ్రీను, ఖాసీం, బాబురావు, వెంకన్న చల్ల కృష్ణ, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక టెక్నాలజీతో అన్ని రకాల క్యాన్సర్ చికిత్సలు అందుబాటులో

### -సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఆన్కాలజిస్ట్ డా సుమంత్ కుమార్

నిజామాబాద్ జూన్ 19:( విజన్ ఆంధ్ర ): అత్యాధునిక టెక్నాలజీతో అన్ని రకాల క్యాన్సర్ లకు చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆన్కాలజిస్ట్, హెమటాలజీ, స్పెషలిస్ట్ డాక్టర్ సుమంత్ కుమార్ మల్లుపట్టు అన్నారు.

శుక్రవారం జిల్లా కేంద్రంలోని యశోద మెడికల్ కేర్ సెంటర్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రస్తుతం క్యాన్సర్ రోగాలకు, అనేక రకాల క్యాన్సర్ చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయని, అందరికీ ఒకే విధమైన చికిత్స అవసరం ఉండదని అన్నారు. ప్రతి వ్యక్తి పరిస్థితిని బట్టి చికిత్స నిర్ణయించబడుతుందన్నారు. చికిత్స యొక్క ముఖ్య ఉద్దేశాలు క్యాన్సర్‌ను పూర్తిగా నియంత్రించడం,తగ్గించడం,రోగి జీవిత నాణ్యత మెరుగుపరచడం,చికిత్స వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్ తగ్గించడం, అవసరమైన చికిత్సను తగ్గించకుండా, సైడ్ ఎఫెక్ట్స్ ను మినిమైజ్ చేయడం, ఆధునిక టెక్నాలజీ ప్రయోజనాలు అని అన్నారు.ప్రస్తుతం ఆసుపత్రుల్లో చాలా పురోగతి చెందిన క్రొత్త టెక్నాలజీ రేడియేషన్ పరికరం హైపర్ సైట్ ఉపయోగిస్తున్నారన్నారని అన్నారు. ఈ కొత్త పద్ధతుల వల్ల వైద్యం మరింత ఉపయోగం కలిగిస్తోందని




తెలిపారు. రేడియేషన్ వైద్యం ప్రత్యేకతలు క్యాన్సర్ ఉన్న భాగాన్ని మాత్రమే టార్గెట్ చేసి చికిత్స చేయడం వలన చుట్టూ ఉన్న మామూలు కణజాలానికి నష్టం తక్కువగా ఉంటుందని తెలిపారు. వైద్యం చాలా ఖచ్చితంగా ఇవ్వబడుతుందని అన్నారు. ఆయన యశోద మెడికల్ సెంటర్ నిజామాబాద్ లో ప్రతి 3వ శుక్రవారం అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ సమావేశంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీ రామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 20 న ఓలంపిక్ డే రన్ కార్యక్రమం విజయవంతం చేయాలి

### నిర్వహణ చైర్మన్ బి. గోపాలం

మక్తల్, జూన్ 19 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏపీ. జితేందర్ రెడ్డి ,పి. మల్లారెడ్డి ఆదేశాల మేరకు జూన్ 23 న,40వ ఒలంపిక్ డే రన్ ను పురస్కరించుకొని, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 20న ఆదివారం ఉదయము 7 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా ఘనంగా ఒలంపిక్ డే రన్ ను నిర్వహిస్తున్నామని ఒలంపిక్ డే పరుగు నిర్వాహన కమిటీ చైర్మన్ బి.గోపాలం, కన్వీనర్లు సి. అబ్రేషన్, విష్ణువర్ధన్, దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఒలంపిక్ డే పరుగులో విద్యార్థులు, క్రీడాకారులు, పిడి,పిఈటిలు యువతీ యువకులు, క్రీడాభిమానులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది క్రీడా సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఒలంపిక్ డే రన్ ను విజయవంతం చేయాలని ఒలంపిక్ డే రన్ నిర్వాహణ కమిటీ చైర్మన్ బి.గోపాలం, కన్వీనర్లు సి. అబ్రేష్, విష్ణువర్ధన్, దామోదర్ తెలిపారు.

## బీజేపీ ప్రభుత్వం 12 సంవత్సరాల పాలనపై జిల్లా మేధావుల సదస్సు ను విజయవంతం చేయండి

మక్తల్ జూన్ 19 విజన్ ఆంధ్ర : నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఈ నెల 21 ఆదివారం మధ్యాహ్నం ఎస్ ఆర్ గార్డెన్ పాత జిల్లా ఆసుపత్రి దగ్గర బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా స్థాయి మేధావుల సదస్సు జిల్లా అధ్యక్షులు కొండా సత్యాయాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుంది.ఈ సదస్సు కు ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు యన్.రాంచందర్ రావ్ , పార్లమెంట్ సభ్యురాలు జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి డీకే అరుణమ్మ హాజరు కాబోతున్నారని జిల్లా ఉపాధ్యక్షులు కర్నె స్వామి,ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డిలు తెలిపారు. ఈ సదస్సు కు జిల్లా లోని మేధావులు కవులు కళాకారులతో పాటు బీజేపీ జిల్లా మండల పదాది కారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు శక్తి కేంద్రం ఇంచార్జి లు, బూత్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరై విజయవంతం చేయాలనీ అన్నారు.కార్యక్రమం లో కిసానమోర్చా జిల్లా అధ్యక్షులు దేవరింటి నర్సింహారెడ్డి,జిల్లా నాయకులు కావాలి వెంకటేష్,మక్తల్ రూరల్ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, మాగనూర్ అధ్యక్షులు పరేవుల జయానంద్ రెడ్డి, క్రిష్ణ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప,, ప్రధాన కార్యదర్శి డి రాఘవేంద్ర,పెగడబండ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ కళాశాలకు కంప్యూటర్ల బహుమతి

## - ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సత్కారం

మక్తల్, జూన్ 19 విజన్ ఆంధ్ర : మంత్రి వాకిటి శ్రీహరి సోదరుడు శేషగిరి స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి కోసం తమ వంతు సాయంగా రెండు కంప్యూటర్లను బహుమతిగా ప్రదానం చేశారు. శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో విద్యార్థుల సమక్షంలోనే మంత్రి వాకిటి శ్రీహరి ఈ కంప్యూటర్లను కళాశాల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డిగ్రీ కాలేజీ మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, త్వరలోనే కళాశాల కోసం ఒక నూతన భవనాన్ని కూడా నిర్మించనున్నట్లు విద్యార్థులకు వెల్లడించారు.

అనంతరం, పాలమూరు విశ్వవిద్యాలయం ఇటీవల విడుదల చేసిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో ప్రథమ సంవత్సరం లో జిల్లా, మండల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల కీర్తిని చాటిన ప్రతిభావంతులైన విద్యార్థులు ఎ. శ్రుతి, జశ్వంత్, టి. నర్సిములు, అపూర్వలను ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# జూన్ 28 మాలల మహాసభను విజయవంతం చేయాలి: డాక్టర్ మంత్రి నర్సింహయ్య

మహబూబ్‌నగర్, అర్బన్ జూన్ 19 (విజన్ ఆంధ్ర) :తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ మంత్రి నర్సింహయ్య ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ మాల మహానాడు జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా "హలో మాల -- చలో మెదక్" కరపత్రాన్ని ఆవిష్కరించారు.

సమావేశంలో మాట్లాడిన డాక్టర్ మంత్రి నర్సింహయ్య, ఎస్సీ వర్గీకరణ అమలు అనంతరం రోస్టర్ విధానం కారణంగా మాలలు, మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జూన్ 28న మెదక్‌లో నిర్వహించనున్న మాలల మహాసభకు పెద్ద ఎత్తున మాలలు, మాల ఉపకులాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ అమలుతో రాష్ట్రంలో మాల వర్గాలకు వారి జనాభా నిష్పత్తికి తగిన ప్రాతినిధ్యం లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాల అమలులో మాల వర్గాలకు నష్టం జరుగుతోందని అన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ విధానం వల్ల అనేక ప్రభుత్వ నియామకాల్లో మాల వర్గాలకు ఒక్క పోస్టు కూడా దక్కని పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా రంగంలోనూ మాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉన్నత విద్యలో ప్రవేశాలు, రిజర్వేషన్ అవకాశాలు తగ్గిపోవడం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని తెలిపారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన మాల వర్గాలకు ఇది మరింత నష్టాన్ని కలిగిస్తోందన్నారు.

అందువల్ల ప్రస్తుత రోస్టర్ విధానాన్ని పునఃసమీక్షించి, మాలలు మరియు మాల ఉపకులాలకు వారి జనాభా, సామాజిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ఏనుపోతుల కర్ణ, రాష్ట్ర కార్యదర్శి కంచిమి గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బా రాములు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంత్రి చెన్నకేశవులు, ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంగి చలపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాడ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల శ్యాంసుందర్, పట్టణ అధ్యక్షులు సాతర్ల శివకుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అయిజలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

అయిజ జూన్ 19 విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అయిజ మండల అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అలంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, తమ చేతుల మీదుగా రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్. మద్దిలేటి, మైనర్ బాబు, మహబూబ్ పాషా, చిన్ని కృష్ణ, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాల మల్లికార్జున్, యూత్ టౌన్ ప్రెసిడెంట్ డి. సూర్యచంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ల సీజ్!

### ఎదుట్ల నుండి గోపాల్‌పేటకు మట్టి రవాణా..

### గోపాల్‌పేట పోలీసుల చర్య.. మైనింగ్ శాఖకు నివేదిక

గోపాల్‌పేట, జూన్ 18:(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు భారీ టిప్పర్లను గోపాల్‌పేట పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎదుట్ల గ్రామం నుండి గోపాల్‌పేట వైపునకు అక్రమంగా మట్టి రవాణా జరుగుతోందనే నమ్మదగిన సమాచారంతో పోలీసులు నిఘా పెట్టారు.

నిన్న రాత్రి సుమారు 7 గంటల సమయంలో గోపాల్‌పేట పోలీస్ సిబ్బంది తనిఖీలు చేపట్టగా, ఎదుట్ల నుండి మట్టి లోడ్‌తో వస్తున్న రెండు భరత్ బెంజ్ టిప్పర్లను (వాహనం నంబర్లు: టిఎస్ 06 ఖఇ 7760 మరియు టిఎస్ 07 జెజె 1822 అడ్డుకున్నారు. ఈ అక్రమ మట్టి రవాణాకు పాల్పడుతున్న నిందితుడు ఎర్రగట్టు తండాకు చెందిన మల్లేష్‌గా పోలీసులు గుర్తించారు.

మట్టి తవ్వకాలకు మరియు రవాణాకు సంబంధించిన ఎలాంటి బిల్లులు, మైనింగ్ శాఖ అనుమతి పత్రాలు చూపకపోవడంతో ఆ రెండు టిప్పర్లను వెంటనే స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వ ముందస్తు అనుమతులు లేకుండా సహజ వనరులను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరించారు. ఈ మేరకు తదుపరి చర్యల నిమిత్తం ఈ రోజు మైనింగ్ అధికారులకు నివేదించినట్లు గోపాల్‌పేట పోలీసులు తెలిపారు

# రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి

## - రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి పిలుపు.

నిజామాబాద్ జూన్19:( విజన్ ఆంధ్ర ): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కాట్పల్లి నగేష్ రెడ్డి పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, డిసిసి కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ 2004లో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యునిగా గెలిచిన తర్వాత మన్మోహన్ సింగ్ ప్రధానిగా రాహుల్ గాంధీని క్యాబినెట్‌లోకి తీసుకుంటామని అడిగినప్పుడు రాహుల్ గాంధీ పార్టీలో ఎంతోమంది సీనియర్లు ఉన్నారని వారికి అవకాశం ఇవ్వాలని చెప్పడం ఆయన నీతి నిజాయితీకి నిదర్శనం అన్నారు. 2009లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచినప్పుడు మన్మోహన్ సింగ్ రాహుల్ గాంధీని ప్రధాని చేయాలి అనుకుంటే మీ పాలన బాగుంది మీరే ప్రధానిగా కొనసాగాలి అని మన్మోహన్ సింగ్ ను ప్రధానిని చేసి ఎలాంటి పదవులు ఆశించకుండా సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం పని చేసిన వ్యక్తి రాహుల్ గాంధీ అని కొనియాడారు.. 2014 తర్వాత దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మత విద్వేషాలకు వ్యతిరేకంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4080 కిలోమీటర్లు భారత్ జోడోయాత్రను చేపట్టడం జరిగిందన్నారు.వానకు ఎండకు భయపడకుండా యాత్రను పూర్తి చేశారని, భారత్ జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ 100 సీట్లు గెలవడం జరిగిందని అన్నారు. ఇటీవల తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల డిసిసి అధ్యక్షులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో రాహుల్ గాంధీ 4:30 గంటలకు సమయం ఇచ్చి మాతో సామాన్య కార్యకర్తగా కలిసి ప్రతి పనిని చేశారని, ఆ శిక్షణ కార్యక్రమంలో మాకు దిశా నిర్దేశం చేశారని , మీనాక్షి నటరాజన్ మా అందరికీ ఫ్లోర్ తుడిచే కార్యక్రమం ఇస్తే ఆ కార్యక్రమంలో కూడా వారు పాల్గొన్నారని, ప్రధాని కాబోయే వ్యక్తి చాలా సాదా సీదా వ్యక్తిగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీని మీరు ప్రధాని కావాలని ఒప్పుకోవాలని మీరు ఒప్పుకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరింత ఉత్సాహంగా పనిచేస్తారని చెప్పడంతో రాహుల్ గాంధీ ఆ మీటింగ్ లో ప్రధాని అభ్యర్థిగా ఒప్పుకోవడం జరిగిందన్నారు.. కాబట్టి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేసే విధంగా కంకణబద్ధులై పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీకి 56వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రాహుల్ గాంధీ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ దేవుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని నగేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బొబ్బిలి రామకృష్ణ



మాట్లాడుతూ ద్వేషపు మార్కెట్‌లో ప్రేమాస్పద దుకాణం (మొహబ్బత్ కీ దుకాన్)

రాహుల్ గాంధీ తన ప్రసంగాల్లో తరచూ వాడే అత్యంత ప్రజాదరణ పొందిన మాట అని రామకృష్ణ అన్నారు.

"నఫ్రత్ కే బజార్ మే, మొహబ్బత్ కీ దుకాన్ ఖోల్ (ద్వేషంతో నిండిన ఈ సమాజంలో, నేను ప్రేమను పంచే దుకాణాన్ని తెరుస్తున్నాను) అని రాహుల్ గాంధీ నినదించారన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ ఉమారాణి రమేష్, నుడా చైర్మన్ కేశ వేణు , రాష్ట్ర సంక్షేమ చైర్మన్ కవిత రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రత్నాకర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ గౌడ్ , జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు యాదగిరి, ఏఐసీసీ కో ఆర్డినేటర్ గన్ రాజ్, నగర కోశాధికారి సకినాల శివ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం, రాజేందర్, రఘు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గణేష్,పంచారెడ్డి చరణ్, సుమన్, కిష్టాగౌడ్, నర్సింగ్, అవీన్, మీనా శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బక్కని నరసింహులు సమక్షంలో టీడీపీలో 30 మంది చేరిక

బెల్లంపల్లి జూన్ 19 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి నియోజకవర్గానికి చెందిన 30 మంది టీడీపీ జాతీయ పోలిట్‌బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో నిర్వహించిన టీఎన్‌టీయూసీ రాష్ట్రస్థాయి సమావేశంలో టీడీపీ చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు. గజ్జల దుర్గయ్య, రామటంకి హరిబాబు, గోమాస రాజం, గోమాస వెంకటేశం, టి.మధునయ్య, డి.సాగర్, తైదల దుర్గయ్య, సంగటి కృష్ణ, బి.కిరణ్, జి.నాగార్జున, కె.రాజనర్సు, మహేష్‌బాబు, గజ్జల శంకర్, పి.వెంకటేష్, టి.అవినాష్, గుడిపల్లి శంకర్, పెద్ది రాము, రాజబాబు, ఎస్‌కే అక్బర్ బాషా, పి.రాజు, డి.శ్రీహరి తదితరులు పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.మణిరామ్ సింగ్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కె.బోస్, గద్దెల నారాయణ, బుక్కెర అంజిబాబు, ఏబీఎన్ మోహన్‌రావు, డి.జగదీప్, నిమ్మకాయల ఏడుకొండలు, గుడిపల్లి శంకర్, కె.శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం



బోథ్, జూన్ 19. (విజన్ ఆంధ్ర) ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పార్లమెంట్ సభ్యులు గొడెం నగేష్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ.38 లక్షల 15 వేలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అదనపు తరగతి గదుల నిర్మాణంను చేపట్టామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. బోథ్ నియోజకవర్గంలోని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థినులు కూడా నాణ్యమైన విద్యను అభ్యసించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు తరగతి గదుల నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. బోథ్ నియోజకవర్గ అభివృద్ధితో పాటు విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# బద్వేలు పట్టణంలో మరుగుదొడ్ల కరువు

**మల మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతున్న మహిళలు**

**మున్సిపాలిటీలో ఉచిత మరుగుదొడ్డి లేని వైనం**

**లక్ష జనాభా ఉన్న పట్టణంలో నగదు చెల్లింపు మరుగుదొడ్డి ఒక్కటే?**

**పబ్లిక్ మరుగుదొడ్ల నిర్మాణాన్ని గాలి వదిలేసిన మున్సిపాలిటీ**

**మున్సిపల్ ప్రత్యేక అధికారి చొరవ తీసుకోవాలని ప్రజలు మనవి**




బద్వేలు, జూన్ 19 (విజన్ ఆంధ్ర) బద్వేలు బస్తీ అవుతుందన్న కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్ర స్వామి చెప్పిన మాట అక్షరాల సత్యం అవుతుంది. ఏటి కెటికి బద్వేలు పట్టణం నలువైపులా విస్తరిస్తోంది నాలుగు రోడ్ల కూడల నుంచి నలువైపుల విస్తరిస్తోంది నాలుగు రోడ్ల నుండి నలువైపుల సుమారు నాలుగు కిలోమీటర్ల వరకు పట్టణం విస్తరించి ఉంది. చుట్టుపక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో బ్రతుకుతెరువు కోసం బద్వేలు పట్టణానికి వస్తుంటారు ప్రజల యొక్క వ్యాపారం బాగా విస్తరించి ఉండడము అదేవిధంగా పట్టణ నడిబోడ్డులో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలకు నిలయం అవడంతో జనాభాపరంగా లక్ష పై మాట ఉండడంతో వివిధ పనుల నిమిత్తం ప్రతిరోజు పట్టణానికి 30 వేలకు పైగానే ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు పేరుకు మాత్రం నియోజకవర్గ మరియు రెవెన్యూ డివిజన్ కేంద్రం. పేరు గొప్ప ఊరు దిబ్బ అనే విధంగా ఉంది తప్ప కాల కృత్యాలు తీర్చుకోవడానికి మాత్రం మూత్రశాలలు మరుగుదొడ్లు ఉండవు ఇంత పెద్ద పట్టణానికి ఒకటంటే ఒకటి మరుగుదొడ్డి లేకపోవడం సిగ్గుచేటు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయడం అనాగరికం. కాదని ఆ పని చేస్తే జరిమానా విధించ బడును. మనం మారదాం. మన పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం అని బద్వేల్ పట్టణంలో అక్కడక్కడ కనిపించే నినాదాలు. కానీ ఆచరణలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. లక్ష పైన జనాభా గల పట్టణంలో మలమూత్ర విసర్జన సమస్య తీవ్రంగా మారింది. గంటల తరబడి ఉగ్గ పట్టుకోవాల్సిందే పట్టణ ప్రజలే గాక, పట్టణానికి వివిధ పనుల మీద వచ్చే ప్రజలు గంటల కొద్ది మహిళలు, పురుషులు, చిన్నపిల్లలు ఉగ్గ పట్టుకొని అటు ఇటు చూస్తూ ఎక్కడ ఖాళీ ప్రదేశం ఉంటే అక్కడ మూత్ర విసర్జన చేయవలసిన పరిస్థితి ఏర్పడింది బద్వేల్ పట్టణంలో మైదుకూరు రోడ్డులో వివిధ రకాల బ్యాంకు కార్యాలయాలు, విద్యాసంస్థలు ఉన్నాయి అదేవిధంగా సిద్దవటం రోడ్డులో చిన్నపిల్లల ఆసుపత్రులు, వ్యాపార సముదాయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు నెల్లూరు రోడ్డులో వివిధ రకాల దేవాలయాలు, హోటల్లు వ్యాపార దుకాణాలు. పాత బద్వేలు రోడ్డులో ఆర్డీవో ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో, ఎండిఓ, సబ్ రిజిస్టర్, పంచాయతీరాజ్, వివిధ రకాల కార్యాలయాలు ఉన్నాయి. వివిధ పనుల నిమిత్తం బద్వేలు పట్టణానికి నియోజకవర్గ వ్యాప్తంగా 7 మండలాలనుంచి సుమారు ప్రతిరోజూ 30 వేల మందికి తగ్గకుండా వస్తుంటారు బద్వేల్ పట్టణంలో దిగిన తర్వాత ఎవరి పనుల నిమిత్తం వారు పట్టణంలో నలువైపులా వెళుతుంటారు . కానీ అత్యవసర సమయాల్లో కాల కృత్యాలు తీర్చుకోవడానికి మరుగుదొడ్డి కనిపించదు దీంతో మహిళలు ఎవరికి చెప్పుకోవాలో దిక్కు తెలియని పరిస్థితుల్లో తిరిగి వారు వాళ్ళ గ్రామానికి చేరుకునేంతవరకు ఉగ్గ పట్టుకొనే పరిస్థితి ఏర్పడడంతో సతమతమవుతున్నారు . ప్రభుత్వ కార్యాలయాల దగ్గర కూడా మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు . పురుషులు మాత్రం ఏ సందులోకో గోందులోకి పోయి మూత్ర విసర్జన వారి పని కానిస్తున్నారు . మలవిసర్జన వస్తే మాత్రం చాలా దారుణంగా ఉంటుంది పరిస్థితి

అటకెక్కిన పర్యావరణ నిబంధనలు:-

బద్వేలు మున్సిపాలిటీ అధికారులు పర్యావరణ నిబంధనలను అటక ఎక్కించారు . సెంట్రల్ పబ్లిక్ హెల్త్ అండ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్ నిబంధనల ప్రకారం పట్టణంలో ప్రతి కిలోమీటర్ల రహదారికి ఒక బహిరంగ టాయిలెట్ ఉండాలి . అవి ఉచిత భాగస్వామ్యంగా ఉండాలి కానీ బద్వేల్ పట్టణంలో పట్టపగలు టార్చ్ లైట్ వేసి వెతికిన ఒక్కటంటే ఒక్క మరుగుదొడ్డి కూడా కనిపించే పరిస్థితి లేదు. మరుగుదొడ్లు లేకపోవడంతో ముఖ్యంగా మహిళలు, మధుమేహ వ్యాధితో బాధపడే వారి పరిస్థితి వర్ణనాతీతం . ఇంత పెద్ద పట్టణంలో ఒక్కటంటే ఒక్కటి కూడా మల మూత్రశాల లేదంటే ప్రజల ముఖ్యంగా మహిళల ఆత్మగౌరవాన్ని బద్వేల్ మున్సిపల్ అధికారులు ఏమాత్రం కాపాడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. మొన్నటి వరకు బద్వేల్ మున్సిపాలిటీలో ఎక్కువ శాతం మహిళలు కౌన్సిలర్లుగా ఉన్న వారి సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని అదేవిధంగా అర్థం చేసుకోనే వారు కరువయ్యారన్నారు . ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలనలో కూడా మహిళల ఆత్మగౌరవం గురించి కూటమి ప్రభుత్వం గుర్తించలేదనే విమర్శలు చక్కర్లు కొడుతున్నాయి.

నాలుగు రోడ్ల కూడలిలో నగదు చెల్లింపు మరుగుదొడ్డి

-----------------------------

పట్టణం నడిబొడ్డున నగదు చెల్లింపు మరుగుదొడ్డి మాత్రం ప్రైవేటు వ్యక్తులు నడుపుతున్నారు దీనిని మున్సిపాలిటీ వారు2006 లో మున్సిపాలిటీ ఏర్పడినప్పుడు మరుగుదొడ్డు నిర్మించారు దీనిని కూడా మున్సిపాలిటీ ఆదాయ వనరుగా మార్చుకున్నారు. హైదరాబాద్ కు చెందిన ఉజ్వల శానిటేషన్ సోషల్ సర్వీసెస్ వారికి అద్దె ప్రాతిపదికన లీజుకు ఇవ్వడం జరిగింది అక్కడ మూత్ర విసర్జనకు ఐదు రూపాయలు, మలమూత్ర విసర్జనకు 10 రూ,, వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది అయితే పట్టణంలో 2,3 కిలోమీటర్ల దూరంలో ఉండేవారు ఒకటిని, రెంటిని ఆపుకొని ఇక్కడికి రావాలంటే కష్టమైన పని. తప్పనిసరి పరిస్థితుల్లో రావాలంటే ఆటోలో ఎక్కి30,నుంచి 40 రూ,, వరకు వదిలించుకోవాల్సిందే

ఆదాయ మార్గాల పైనే మున్సిపాలిటీ కన్ను

-----------------------------

ఆదాయం వచ్చే పనులైతే వెంటనే మున్సిపాలిటీ వారు చేపడతారని. నాలుగు రోడ్ల కూడలిలో రెండు దశాబ్దాల కిందట నిర్మించిన మరుగుదొడ్లు వేలం వేసి ప్రైవేట్ వ్యక్తుల చేత నడిపిస్తున్నారు అలాగే మైదుకూరు రోడ్డులో హెచ్ పి పెట్రోల్ బంక్ ఏర్పాటుచేసి ఆదాయ వనరుగా మార్చుకున్నారు ఇలా ఆదాయం వచ్చే పనులు అయితే వెంటనే చేపడుతున్న బద్వేల్ మున్సిపల్ అధికారులు ప్రజల ఆత్మగౌరవం కాపాడే పనులు మాత్రం చేపట్టడం లేదు అందులో ఆదాయం రాదనే ఉద్దేశం ఉన్నట్లు తెలుస్తుంది

ప్రజల అభిప్రాయాలు :-

--1). చాలా కష్టంగా ఇబ్బందులు పడుతున్నామయ్యా నేను రోజు మా గ్రామంలో నుండి బద్వేలలో చింతాకు, కూరగాయలు అమ్ముకొనుటకు వస్తుంటాను మూత్ర విసర్జనకు పోవాలంటే కష్టంగా ఉంది, ఎక్కడికి పోవాలో తెలియడం లేదు డబ్బులు ఇచ్చి అక్కడికి పోవాలంటే కష్టంగా ఉంది కాబట్టి ప్రభుత్వం ఉచిత మరుగుదొడ్లు కట్టిస్తే మాలాంటోళ్లకు ఇబ్బంది ఉండదు



శాంతమ్మ, గూడెం గ్రామం, బద్వేలు

2). వివిధ పనుల మీద ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటాము కార్యాలయాల్లో బాత్రూంలు లేకపోవడంతో మహిళలు పురుషులు అనేక ఇబ్బందులు పడుతున్నాము వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఉచిత మరుగుదొడ్లు బద్వేల్ పట్టణంలో నిర్మించాలని కోరుచున్నాము



బాలయ్య, కొత్తపల్లె. బి. మఠం.

# 2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలి విడత అన్నదాత సుఖీభవ

**- పీఎం కిసాన్ నిధులు విడుదల చేయనున్న ప్రభుత్వం.**

**- నేడే(ఈ నెల 20 న) రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబునాయుడు గారు పల్నాడు జిల్లా చిలకలూరి మండలం లింగం గుంట్ల నుండి అన్నదాత సుఖీభవ నిధుల విడుదల**

**జిల్లాలో 2,14,830 మంది అన్నదాత సుఖీభవ,1,91,664 మంది పి ఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో జమకానున్న మొత్తం రూ.145.75 కోట్లు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

కడప,జూన్ 19:( విజన్ ఆంధ్ర) అర్హులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "అన్నదాత సుఖీభవ" మరియు కేంద్ర ప్రభుత్వ "ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (ౡవీ-ఖఱఴఖఅ)" పథకాల కింద నిధుల విడుదల కార్యక్రమాన్ని శనివారం (జూన్ 20)రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పల్నాడు జిల్లా చిలకలూరి మండలం లింగం గుంట్ల నుండి అన్నదాత సుఖీభవ నిధుల విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాలు మరియు మండల స్థాయిలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,14,830 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం నిధులు రూ. 107.42 కోట్లు 1,91,664 మంది రైతులకు పీఎం-కిసాన్ పథకం నిధులు రూ. 38.33 కోట్లు , ఈ రెండు పథకాల ద్వారా జిల్లాకు మొత్తం రూ. 145.75 కోట్లు లబ్ది రైతుల ఖాతాల్లో జమ కానున్నాయన్నారు.

నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు -- నిధుల విడుదల వివరాలు.

పులివెందుల నియోజకవర్గం, 41,676 మంది కి అన్నదాత సుఖీభవ నిధులు రూ. 20.84 కోట్లు,37,234 మందికి పీఎం-కిసాన్ నిధులు రూ. 7.45 కోట్లు మొత్తం రూ. 28.28 కోట్లు.

జమ్మలమడుగు నియోజక వర్గం 35,150 మంది కి అన్నదాత సుఖీభవ నిధులు రూ. 17.57 కోట్లు,31,686 మంది కి పీఎం- కిసాన్ నిధులు రూ. 6.34 కోట్లు , మొత్తం రూ. 23.91 కోట్లు.

బద్వేల్ నియోజక వర్గం: 34,253 మందికి అన్నదాత సుఖీభవ నిధులు రూ. 17.13 కోట్లు,30,439 మంది పీఎం-కిసాన్ నిధులు రూ. 23.21 కోట్లు మొత్తం రూ. 23.21 కోట్లు.

మైదుకూరు నియోజక వర్గం 34,173 మందికి అన్నదాత సుఖీభవ నిధులు రూ. 17.09 30,601 మంది పీఎం-కిసాన్ నిధులు రూ. 6.12 కోట్లు మొత్తం రూ. 23.21 కోట్లు.

కమలాపురం నియోజక వర్గం

30,405 మందికి అన్నదాత సుఖీభవ నిధులు రూ. 15.20 కోట్లు, 27,137 మంది పీఎం-కిసాన్ నిధులు రూ. 5.43 కోట్లు మొత్తం రూ. 20.63 కోట్లు.

రాజంపేట నియోజక వర్గం:

27,555 మంది కి అన్నదాత సుఖీభవ నిధులు రూ. 13.78 కోట్లు ,24,419 మందికి పీఎం-కిసాన్ నిధులు రూ. 18.66 కోట్లు మొత్తం రూ. 18.66 కోట్లు.

ప్రొద్దుటూరు నియోజక వర్గం:

10,201 మంది కి అన్నదాత సుఖీభవ నిధులు రూ. 5.10 కోట్లు,9,223 మంది కి పీఎం-కిసాన్ నిధులు రూ. 1.84 కోట్లు మొత్తం రూ. 6.95 కోట్లు.

కడప నియోజకవర్గం:

1,418 మంది అన్నదాత సుఖీభవ రూ. 0.71 లక్షలు

925 మందికి పీఎం-కిసాన్ నిధులు రూ. 0.91 లక్షలు

మొత్తం రూ. 89 లక్షలు .

జిల్లా లో అత్యధిక లబ్ధిదారులు పులివెందుల నియోజకవర్గంలో ఉండగా, ఆ తరువాత జమ్మలమడుగు,బద్వేల్, మైదుకూరు నియోజక వర్గాలు నిలిచాయి.

రైతుల సంక్షేమానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని అర్హులైన రైతులందరికీ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టారని కలెక్టర్ తెలిపారు. రైతులు సమీప రైతు సేవా కేంద్రాలకు హాజరై కార్యక్రమాన్ని వీక్షించి, పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.

# ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను విస్మరించాయి

## జోగు రామన్న



ఆదిలాబాద్, జూన్ 19 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రైతాంగ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లాధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి పూర్తిగా ఎగవేసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, పార్లమెంటు సభ్యుడు గోడం నగేశ్ కు రైతులపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. ఎమ్మెల్యేకు ఎయిర్ పోర్ట్, పారిశ్రామిక కారిడర్ ఉన్న శ్రద్ధ రైతులపై ఎందుకు లేదని ప్రశ్నించారు. దేశంలోనే అత్యధిక భద్రత గల ప్రాంతంగా ఆదిలాబాద్ కు పేరు ఉందని అన్నారు. ఈ క్రమంలోనే ఎయిర్ పోర్ట్ అధికారులు గతంలోనే స్థలాన్ని సేకరించి ఉంచాలని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు ఎకరాల వరకు రైతు భరోసాను ఇచ్చి ఎందుకు ఆపివేసిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆపివేసిన రైతు భరోసా తో పాటు యాసంగి కాలంలో ఇవ్వాల్సిన దానిని సైతం ఇచ్చేవరకు ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే వారం రోజుల్లో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం మాజీ మంత్రి హరీష్ రావు జిల్లాకు రానున్నారని తెలిపారు. జిల్లాలో తక్కువ వర్షపాతం నమోదు అయిన నేపథ్యంలో విత్తనాలు నాటిన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వారికి రెండో విడతలో అందజేయనున్న విత్తనాలను సబ్సిడీ కింద అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో జిల్లా బీఐఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుర్నపల్లి గిరిజన గ్రామంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



ంచర్ల, జూన్ 19 (విజన్ ఆంధ్ర) : లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను చర్ల మండలంలోని కుర్నపల్లి గిరిజన గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.

ఈ వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి పాల్గొని ప్రసంగించారు. గిరిజనుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాన్ని నాయకులు కొనియాడారు. మారుమూల ప్రాంతాల్లోని గిరిజనులతో కలిసి ఈ వేడుకలు జరుపుకోవడం ద్వారా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుబంధం మరింత బలపడిందని వారు పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని నాయకులు హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లంక రాజు, బ్రహ్మానంద రెడ్డి, కాపుల నాగరాజు, నాని బాబు, సీతాపతి రాజు, రాంపండు, జిల్లా కార్యదర్శి సోడి చలపతి, వర్ష సూరిబాబు, మేడ బత్తిన వాసు, మాజీ ఎంపిటిసి కుంజా చంటితో పాటు కొన్న, కుర్నపల్లి, ఎర్రబోరు, రామచంద్రపురం గ్రామాల యువత, పార్టీ కార్యకర్తలు, గిరిజన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# చర్లలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

చర్ల, జూన్ 19 (విజన్ ఆంధ్ర): లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను చర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించాయి, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు ,ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రంకి బాబ్జి, బండారు రామకృష్ణ, చీమకుర్తి భద్రం, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, సామాజిక న్యాయం, యువత అభ్యున్నతి మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు, రాహుల్ గాంధీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవిస్తూ భావి భారత ప్రధాన మంత్రిగా దేశానికి సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఎర్రంకి బాబ్జి, బండారు రామకృష్ణ, చీమకుర్తి వీరభద్రం, జవ్వాది రవికుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, చర్ల మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ కాపుల కృష్ణ, లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగా, మేడిచర్ల వీరకుమార్, సుందరి సురేష్, నేదురి సత్యనారాయణ, ఆవుల విజయభాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి, అలవాల బాలు, ఆవుల శ్రీనివాసరావు, గూడాపాటి రామకృష్ణ, ఆవుల బాబురావు, పటేల్ వెంకటేశ్వర్లు, దోమల రవికాంత్, కోట రత్నాజీ, విశ్వ నాగభూషణం, పరిటాల సంతోష్, లక్ష్మణరావులతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నడి రోడ్డు పై కారు దగ్ధం

## -తప్పిన ప్రాణ ప్రాయం సురక్షతంగా కారు లో ఉన్న వ్యక్తులు



చారకొండ,జూన్19( విజన్ ఆంధ్ర )రోడ్డు పై ప్రయాణిస్తున్న కారులో నుంచి ఆకస్మాత్తుగా మంటలు చిలరేగాయి. ఘటన నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల పరిధిలోని జూపల్లి సమీపాన జడ్చర్ల కోదాడ ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. హైదరాబాద్ బి.ఎన్.రెడ్డికి చెందిన వ్యక్తి కారులో డ్రైవింగ్ చేస్తున్న కృష్ణకుమార్ తో పాటు, మరో ముగ్గురు మహిళలు దర్శనానికి శ్రీశైలం నుంచి బయలుదేరారు.దాంతో శ్రీశైలం వెళ్లే దారిలో రోడ్డు తెలియక జడ్చర్ల కోదాడ జాతీయ రహదారి వైపు వాహనాన్ని మళ్ళించారు.రాంగ్ రూటు వచ్చినమని అప్రమత్తమైన సందర్భంలో కారులో నుండి పొగలు రావడం గమనించిన డ్రైవింగ్ చేసిన కృష్ణకుమార్ అప్రమతమై వెంటనే కారులో నుంచి మిగతా వారందరితో దిగేశారు.వెంటనే కారులో మంటలు వ్యాపించి కారు బూడిదయింది.గమనించిన స్థానికులు పరిచేరుకొని ఫైర్ సమాచారం అందించడంతో స్థలానికి కల్వకుర్తి అగ్నిమాపక ఇబ్బంది ఘటన స్థలం చేరుకొని చేరుకొని మంటలను అదుపు చేశారు.

# యూరియా పంపిణీ చేసిన అధికారులు



అచ్చంపేట జూన్ 19 ( విజన్ ఆంధ్ర) : ఖరీఫ్ సీజన్ సంబంధించి యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి నరేష్ తెలిపారు ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని కొండనాగుల పిఎసిఎస్ గోదాంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు యూరియా కావలసిన రైతులు ఉదయం ఆరు గంటలకు మధ్యాహ్నం మూడు గంటలకు ఫర్టిలైజర్ యాప్ లో యూరియా బుకింగ్ చేసుకోవాలని ఏవో తెలిపారు బుకింగ్ చేసుకున్న రైతులు తమ ముఖ్యంగా ఐడి మరియు ఆధార్ కార్డుతో సంబంధిత ఎరువుల కేంద్రానికి వచ్చి యూరియా కొనుగోలు చేసుకోవాలని ఆయన సూచించారు ఈ రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా యూరియా రైతులందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్ కొండనాగుల పిఎసిఎస్ సీఈఓ రాజ వర్ధన్ రెడ్డి ఏఈఓ రత్నారావు రైతులు తదితరులు పాల్గొన్నారు

# అల్కాపూర్ టౌన్‌షిప్‌లో సిలిండర్ పేలుడు: మహిళకు గాయాలు

గండిపేట జూన్ 19 (విజన్ ఆంధ్ర): నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర ప్రమాదం తప్పింది. అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని ఒక ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలడంతో ఓ మహిళ గాయపడ్డారు. బాల్కనీలో పేలిన సిలిండర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్కాపూర్ టౌన్‌షిప్, రోడ్ నెం. 9లో ఉన్న ఒక ఇండిపెండెంట్ ఇళ్లలోని మూడవ అంతస్తులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అక్కడ నివాసముంటున్న గృహిణి శ్రీమతి గీత (40) తన ఇంటి బాల్కనీలో హెచ్‌పి (హ్మ) గ్యాస్ సిలిండర్‌ను ఉంచారు. అయితే, అది ఆకస్మికంగా తీవ్ర శబ్దంతో పేలిపోయింది.

ఈ పేలుడు ధాటికి బాల్కనీకి సంబంధించిన గోడ కొంతభాగం కూలిపోయింది. ఆ గోడ శిథిలాలు గీత కాళ్లపై పడటంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు ఆమెను సమీపంలోని 'భూమి హాస్పిటల్‌'కు తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా (స్థిరంగా) ఉందని, ఆందోళన చెందాల్సిన పనిలేదని వైద్యులు స్పష్టం చేశారు.

సమాచారం అందుకున్న వెంటనే నార్సింగి పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చి, పరిస్థితిని సమీక్షించారు. ఈ ప్రమాదంలో గీత మినహా మరెవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు ధృవీకరించారు. గ్యాస్ సిలిండర్ ఏ కారణం చేత పేలిందనే కోణంలో సంబంధిత అధికారులు విచారణ చేపట్టారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ అందజేత



ముధోల్:19జూన్:విజన్ ఆంధ్ర : ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు బాసర సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్ కంప్యూటర్ ను ప్రధానోపాధ్యాయులు గీత కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవల తనకు విద్య బుద్దులు నేర్పించిన గురువు కొక్కుల గంగాధర్ పదవి విరమణ పొందారన్నారు. ఆయన కోరిక మేరకు రూ.50వేల గల కంప్యూటర్ ను అందజేసినట్టు సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బాసర ట్రిబుల్ ఐటీ లో ఇద్దరు విద్యార్థులు సీట్లను పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ అందజేయడం ఎంతో గర్వకారణం అని మండల విద్యాధికారి రమణారెడ్డి అన్నారు. అనంతరం సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణలత, కవిత, బాసర మాజీ ఎంపీటీసీ బాలరాజు గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్, ఎస్‌టీఎల్‌ఎస్ పోస్టుల తాత్కాలిక ఎంపిక జాబితా విడుదల

**- జిల్లా కలెక్టర్ కార్యాలయ వెబ్‌సైట్‌లో జాబితా ప్రచురణ**

**- లోపాలు, పెండింగ్ పత్రాలపై అభ్యంతరాలకు అవకాశం**

**- డీఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంలో పత్రాల సమర్పణకు మూడు రోజుల గడువు**

**- గడువు దాటిన తర్వాత వచ్చిన అభ్యంతరాలు పరిగణనలోకి రావని స్పష్టీకరణ**

కుత్బుల్లాపూర్, జూన్ 19 (విజన్ ఆంధ్ర):మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ల్యాబొరేటరీ టెక్నీషియన్ (ఎల్‌టీ ఈ), సీనియర్ ట్యూబర్‌క్యులోసిస్ ల్యాబొరేటరీ సూపర్వైజర్ (ఎస్‌టీఎల్‌ఎస్) పోస్టుల నియామకాలకు సంబంధించిన తాత్కాలిక (ప్రొవిజనల్) ఎంపిక జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సి. ఉమా గౌరి తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తుల స్థితిని పరిశీలించి, ఎంపిక జాబితాలోని 'రిమార్క్స్' కాలమ్‌లో పేర్కొన్న లోపాలు, పెండింగ్‌లో ఉన్న ధ్రువపత్రాలు లేదా ఇతర వివరాలను గమనించాలని సూచించారు. జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నా, అదనపు లేదా పెండింగ్ పత్రాలను సమర్పించాల్సి ఉన్నా, సంబంధిత అభ్యర్థులు శనివారం, సోమవారం, మంగళవారం రోజుల్లో కార్యాలయ సమయాల్లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) కార్యాలయంలో తమ అభ్యంతరాలతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించాలని కోరారు. నిర్దేశించిన గడువు అనంతరం అందే అభ్యంతరాలు, దరఖాస్తులు లేదా పత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబోమని డాక్టర్ సి. ఉమా గౌరి స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా తమ వివరాలను సరిచేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# భూపాలపల్లి జిల్లాలో భూ రీ సర్వే చేపట్టాలి :లోకేష్ స్టాంప్స్ ఆరిజిస్ట్రేషన్ కమీషనర్

భూపాలపల్లి జిల్లా జూన్ 19 ( విజన్ ఆంధ్ర ) మొదటి నక్ష లేని గ్రామాల రీ-సర్వే, 70 గ్రామాలు మరియు నక్షా పై శుక్రవారం సీసీఎల్ ఏ లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవగాంధీ హనుమంతు హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో నక్షలు లేని (13) గ్రామాలను గుర్తించి రీ సర్వే చేపట్టుటకు ప్రభుత్వం భూ సర్వే చట్టం ప్రకారం 5(1), 6(1) గెజిట్ నోటిఫికేషన్లు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి డివిజన్‌లోని మొగుళ్లపల్లి మండలం అకినపల్లి గ్రామం మరియు టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ (వి) గ్రామాలలో రీ సర్వే పనులు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా కాటారం డివిజన్‌లోని మహాముత్తారం మండలం గండికామారం గ్రామంలో రీ సర్వే నిమిత్తం శుక్రవారం గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గ్రామసభను 20వ తేదీన నిర్వహించేందుకు నిర్ణయించామని తెలిపారు. గ్రామసభ నిర్వహణ అనంతరం తదుపరి రోజు నుండి రీ సర్వే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 01.06.2026న జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు సంబంధించిన (70) గ్రామాలకు భూ సర్వే చట్టం ప్రకారం 5(1) గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి 17.06.2026 తేదీన 6(1) నోటిఫికేషన్ జారీ చేసి జిల్లాలోని అన్ని మండల తహశీల్దార్లకు పంపించామని పేర్కొన్నారు.

ప్రస్తుతం భూపాలపల్లి డివిజన్‌లోని (6) మండలాలలో ప్రభుత్వ భూముల ఎంజాయ్మెంట్ సర్వే పనులు కొనసాగుతున్నాయని, ఈ పనులు పూర్తైన అనంతరం (70) గ్రామాలలో రీ సర్వే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. రీ సర్వే వల్ల జిల్లాలోని కొన్ని గ్రామాలలో గ్రామ నక్షలు లేకపోవడం వల్ల రైతుల భూముల హద్దులను ఖచ్చితంగా గుర్తించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనివల్ల సరిహద్దు వివాదాలు తరచుగా ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. రీ సర్వే ద్వారా పొలాల గట్టు హద్దులు, రోడ్లు, చెరువులు, కాలువలు, గ్రామ కమత భూములను ఖచ్చితంగా గుర్తించి హద్దు రాళ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు భూమికి సంబంధించిన అక్షాంశాలు, రేఖాంశాలతో కూడిన ఖచ్చితమైన భూ పటం అందజేయబడుతుందని పేర్కొన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఈ వివరాలను పట్టాదారు పాస్ పుస్తకాలలో నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులో భూముల హద్దులను మార్పు చేసే అవకాశం ఉండదని తెలిపారు. అలాగే ప్రతి రైతుకు భూ ఆధార్ జారీ చేయడానికి కూడా ఇది ఉపయుక్తమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, డిటి హరిహర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాక్టర్ లోయలో పడి ఇద్దరికి గాయాలు

**- ఒకరి పరిస్థితి విషమం..**

**- 108 సిబ్బంది సకాలంలో స్పందన**

టేకులపల్లి జూన్ 19(విజన్ ఆంధ్ర) : కొయ్యగూడ నుంచి గంగారం వైపు వెళ్తున్న ట్రాక్టర్ దంతల తండా దాటిన తర్వాత మామిడి తోట సమీపంలోని మలుపు వద్ద అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి గాయపడ్డారు.సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని బాధితులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, కొత్తగూడెంకు తరలించి చికిత్స కోసం చేర్పించారు.ప్రమాదంలో గాయపడిన వారిలో ట్రాక్టర్ డ్రైవర్ రాజ్‌కుమార్ (31) పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఆయన మాట్లాడలేని స్థితిలో ఉన్నట్లు వైద్య వర్గాలు తెలిపాయి.మరో బాధితుడు ఊకే నాగేశ్వరరావు (33), తండ్రి బుచ్చయ్యకు తల, కంటి భాగం, మోకాళ్ల వద్ద గాయాలయ్యాయి. ఆయనకు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.ప్రమాద సమాచారం అందిన వెంటనే స్పందించి బాధితులను ఆసుపత్రికి తరలించిన 108 సిబ్బంది ఈఎంటీ రాధా మరియు పైలెట్ వెంకట రామారావు సేవలను స్థానికులు అభినందించారు.

# నేరాల నివారణకు నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలి

**- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి**

**- మంచాల పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ**



ఇబ్రహీంపట్నం, జూన్ 19 (విజన్ ఆంధ్ర ) : నేరాల నివారణకు నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి అన్నారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ డా.తరుణ్ జోషి, ఐపీఎస్ శుక్రవారం మంచాల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ పరిపాలన మరియు విధుల నిర్వహణపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, ప్రజల ఫిర్యాదుల పరిష్కార విధానం, శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ చర్యలు, స్టేషన్ పరిపాలనా వ్యవస్థ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమై వారి విధి నిర్వహణను అభినందిస్తూ, మరింత సమర్థవంతంగా సేవలందించాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన మరియు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడం ప్రతి పోలీసు అధికారి కర్తవ్యమని కమిషనర్ పేర్కొన్నారు. ఫిర్యాదులను సత్వరమే నమోదు చేసి పరిష్కరించడం, కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడం, నేరాల నివారణ మరియు గుర్తింపులో అప్రమత్తంగా వ్యవహరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, సమర్థవంతంగా పరిష్కరించాలన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, వృత్తిపరమైన ప్రమాణాలను పాటించాలన్నారు. బీట్ పోలీసింగ్ మరియు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలన్నారు. నేరాల నివారణకు నిఘా వ్యవస్థను పటిష్ఠం చేసి, ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. స్టేషన్ రికార్డులు, డాక్యుమెంటేషన్ మరియు పరిపాలనా వ్యవస్థను ఎప్పటికప్పుడు నవీకరించి సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తూ, అవసరమైన సహాయాన్ని సకాలంలో అందించాలన్నారు. తనిఖీ కార్యక్రమంలో మహేశ్వరం జోన్ డీసీపీ నారాయణరెడ్డి, ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసీపీ కెపివి.రాజు, పాల్గొని, పోలీస్ కమిషనర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ తనిఖీ ద్వారా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు ప్రజా కేంద్రిత పోలీసింగ్ సేవలను అందించాలనే తన నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది. సీపీ వెంట మంచాల సీఐ మధు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, తదితరులున్నారు.

## మురికి కాలువను శుభ్రం చేసిన 8వ వార్డు మెంబర్ మత్తాలి

అయిజ జూన్ 19 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం బింగిదొడ్డి గ్రామ పంచాయతీ పరిశుద్ధ కార్మికులు లేక స్వయంగా 8 వ వార్డు మెంబర్ బింగిదొడ్డి మత్తాలి సలిక పట్టి కాలువ తీసి శుభ్రం చేయడం జరిగింది. జిల్లా అధికారులు, మండల అధికారుల నిర్లక్ష్యం వల్లే పరిశుద్ధ కార్మికులు రావడం లేదు. ముఖ్యంగా గ్రామ అధికారుల విధుల నిర్లక్ష్యం వళ్లే జరిగిందని చెప్పొచ్చు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోగలరని గ్రామ ప్రజలు కోరారు.

# 21 న యోగ కార్యక్రమానికి అందరు ఆహ్వానితులే

భూపాలపల్లి జిల్లా జూన్ 19 (విజన్ ఆంధ్ర ) జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ నందు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21వ తేదీన యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయుష్ వైద్యులు మరియు నోడల్ అధికారి డా. రాఘవేంద్ర రావు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 6.45 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఈ యోగా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తదితర ప్రముఖులు పాల్గొననున్నారని తెలిపారు. అధికారులు, అనదికారులు

ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రూ.87 కోట్ల విలువైన సీఆర్ఎఫ్ రోడ్ల పనులకు శంకుస్థాపన

**- తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయి**

**- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డి**

రంగారెడ్డి ప్రతినిధి, జూన్ 19 (విజన్ ఆంధ్ర ) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో చేపట్టిన, పూర్తయిన సుమారు రూ.87 కోట్ల విలువైన సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఎఫ్) రోడ్ల పనులకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... తిమ్మాపూర్ గ్రామానికి వివిధ ప్రాంతాలతో మెరుగైన రహదారి అనుసంధానం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ నిధులతో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో పలు రహదారి నిర్మాణ పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. కొంగర, రావిరాల, శ్రీశైలం రోడ్డు, లాచునూరు, అవరమియగూడెం, జబార్‌గూడ, ఎలిమినేడు, కప్పాడు, తుర్కగూడెం, చర్లపటేల్‌గూడెం, ఇబ్రహీంపట్నం రోడ్డు, గుమ్మడవెల్లి, మీర్‌ఖాన్‌పేట, కుర్మిద్ద తదితర ప్రాంతాలకు మెరుగైన రహదారి అనుసంధానం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా మాదాపూర్, బేగంపేట్ ప్రాంతాలతో కూడా కనెక్టివిటీ పెంచే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రంగారెడ్డి జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు మెరుగుపడితే గ్రామాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఈ ప్రాంతం పట్టణీకరణ దిశగా వేగంగా అభివృద్ధి చెందుతోందని, ముఖ్యంగా రియల్ ఎస్టేట్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు

దేశవ్యాప్తంగా ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుల్లో భాగంగా తెలంగాణకు మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు ప్రతిపాదించబడినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. హైదరాబాద్--పూణే, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--చెన్నై మార్గాల్లో బుల్లెట్ ట్రైన్ల ఏర్పాటుకు ప్రాథమిక అంచనా వ్యయం సుమారు రూ.5 లక్షల కోట్లు కాగా, భూసేకరణ వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇది రూ.10 లక్షల కోట్ల వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్లకు సంబంధించిన సర్వే పనులు కొనసాగుతున్నాయని, సర్వే మరియు డీపీఆర్ (డీపీఆర్) పూర్తైన వెంటనే టెండర్ల ప్రక్రియ చేపట్టి పనులను వేగవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఈ మూడు బుల్లెట్ ట్రైన్ కారిడార్లు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గేమ్ ఛేంజర్‌గా మారనున్నాయని అభిప్రాయపడ్డారు. అలాగే హైదరాబాద్ చుట్టుపక్కల మరో రింగ్ రోడ్డు ఏర్పాటు చేసే దిశగా కూడా ఆలోచనలు జరుగుతున్నాయని, ఉత్తర హైదరాబాద్ ప్రాంతంలో భూసేకరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.20 వేల కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల వరకు వ్యయం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని రంగారెడ్డి జిల్లా గ్రామాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, ఈ ప్రాంత అభివృద్ధికి రహదారి అనుసంధానం అత్యంత కీలకమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృషితో ఈ ప్రాంతానికి కేంద్ర నిధుల ద్వారా రూ.100 కోట్ల విలువైన రహదారి పనులు మంజూరైనట్లు తెలిపారు. గతంలో కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు అందకపోవడం వల్ల కొన్ని రహదారి పనులు ఆలస్యమైన విషయం వాస్తవమేనని అంగీకరించిన మంత్రి, ఇకపై అలాంటి పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొంగర, రావిరాల, తిమ్మాపూర్, లాచునూరు, అవరమియగూడెం తదితర ప్రాంతాలకు సంబంధించిన అన్ని రహదారి నిర్మాణ పనులను తక్షణమే సమీక్షించి, రాబోయే కొద్ది నెలల్లో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రంగారెడ్డి జిల్లా, ముఖ్యంగా కందుకూరు మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు-భవనాల శాఖ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్, టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ, ఎస్టీ బాధితులకు అండగా నిలుస్తా: బ్యాగరి రాజు

చేవెళ్ల, జూన్ 19 (విజన్ ఆంధ్ర): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు న్యాయం జరిగేలా తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని మొయినాబాద్ మున్సిపాలిటీ సురంగల్ వార్డుకు చెందిన బ్యాగరి రాజు తెలిపారు. రంగారెడ్డి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా జిల్లా కలెక్టర్ నియమించిన నేపథ్యంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. చట్టం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరికీ అందేలా పనిచేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. కమిటీ లక్ష్యాల సాధనకు అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు.

# మాజీ మంత్రి కేటీఆర్ తో తాండ్ర భేటీ

**- టిఎన్ఆర్ ట్రస్ట్ సేవలు కొనసాగించమన్న కేటీఆర్**

కొత్తగూడెం బ్యూరో, జూన్ 20 (విజన్ ఆంధ్ర) టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరావు హైదరాబాద్‌లో మాజీ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశంలో ఐటీ రంగ అభివృద్ధి, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల విస్తరణపై సుదీర్ఘంగా చర్చించారు.
తెలంగాణ రాష్ట్ర యువతకు ఐటీ రంగంలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ అవసరమని తాండ్ర వెంకటేశ్వరావు అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతకు సాంకేతిక నైపుణ్యాలు, డిజిటల్ శిక్షణ అందించి ఐటీ రంగంలో అవకాశాలు పెంచాలని సూచించారు.
ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఐటీ రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ట్రస్ట్ చేస్తున్న సేవలు



అభినందనీయమని పేర్కొన్నారు. పేద కుటుంబాలు, విద్యార్థులు, రైతుల సంక్షేమం కోసం ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.
తాండ్ర వెంకటేశ్వరావు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా యువత ఉపాధి, విద్యా అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి మేము అడ్డు కాదు అభివృద్ధి చేస్తే సంతోషించేది మేమే

జన్నారం, జూన్ 19 (విజన్ ఆంధ్ర) : గ్రామ అభివృ ద్ధికి మేము అడ్డు కాదని అభివృద్ధి చేస్తే ముందుగా సంతోషించేది మేమే అని జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామ శివాజీ యూత్, బిజెపి కార్యకర్తలు అన్నారు. శుక్రవారం రోజున వారు మాట్లాడుతూ కవ్వాల్ గ్రామ అభివృద్ధి కొరకై నూతన సర్పంచిని ఎన్నుకోవాలని గ్రామంలోని యువత అందరం కలి సి సర్పంచ్ సక్రు నాయక్ కి మద్దతుగా నిలిచి గెలి పించుకున్నందుకు గ్రామ అభివృద్ధికి మేమే అడ్డు పడుతున్నామని ఎమ్మెల్యేకే చెప్పడం సరి అయిం ది కాదని వారు అన్నారు. ఇప్పటివరకు మండలం లోని అన్ని గ్రామాలు అభివృద్ధి పతంలో ముందు కు వెళితే కవ్వాల్ గ్రామం మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉందని అన్నారు. అభివృద్ధి చేస్తే ముందుగా సంతోషించేది యువతేనని ప్రతి విష యంలో యువత గ్రామపంచాయతీకి తోడుంటా మని వారు తెలిపారు. సర్పంచ్ మాటలు వారి మనోభావాలను దెబ్బతీశాయని ఇకపైన సర్పంచ్ తన పద్ధతిని మానుకోవాలన్నారు. ఇలాంటి పద్ధతి మానుకోకపోతే గ్రామపంచాయతీ సాక్షిగా అభివృ ద్ధి పనులపై వారిని నిలదీసే అడుగుతామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ శాఖ, శివాజీ యూ త్ అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పబ్లిక్ స్కూల్ మీద రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

**- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

ఇబ్రహీంపట్నం, జూన్ 19 (విజన్ ఆంధ్ర ) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ మీద రాజకీయాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తే, అభినందించాల్సింది పోయి, బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. పబ్లిక్ స్కూల్ పై ఎలాంటి అనుమానాలు ఉన్న పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయ బృందం ద్వారా వాస్తవాలు తెలుసుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ విద్యను ఉద్దేశపూర్వకంగా విధ్వంసం చేశారని, నేడు కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వికాసం వైపు అడుగులు వేస్తున్నారని చెప్పారు. గత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సీఎం రేవంత్ గ్రామ సర్పంచ్ కి మెమొరాండం ఇవ్వడానికి అవకాశం కల్పించలేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామానికి సరిపడ నీళ్లు రావడం లేదని అనడం నిజంగా హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తే, ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామానికి రూ.4 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని చెప్పారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎమ్మెల్యే తన వంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కనీసం సర్పంచులను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మరోసారి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని, అభివృద్ధిని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో సహకార సంఘం చైర్మన్ హనుమంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతీరి ఏలేష్, మాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ సలాం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సికిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు పరమేశ్, సీనియర్ నాయకులు మార సురేష్, చంద్రయ్య, జంగయ్య గౌడ్, ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నూకం బాలరాజ్, చింధం శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా దినోత్సవం సందర్భంగా ఉచిత జన్యు నిర్ధారణ శిబిరం

**- 2047 నాటికి సికిల్ సెల్ రక్తహీనత నిర్మూలనే లక్ష్యం**

**- డీఎంహెచ్‌వో డాక్టర్ తుకారం రాథోడ్**

టేకులపల్లి జూన్ 19(విజన్ ఆంధ్ర). ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా దినోత్సవం సందర్భంగా అసాంక్రమిక వ్యాధుల (ఎన్‌సీడీ) జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్‌లో సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ కోసం సికిల్ సెల్ క్యారియర్లకు ఉచిత జన్యు నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ, 2047 నాటికి భారతదేశం నుంచి సికిల్ సెల్ రక్తహీనత వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఉచిత నిర్ధారణ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సికిల్ సెల్ వ్యాధి లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. సికిల్ సెల్ ఎనీమియా అనేది



తల్లిదండ్రుల నుంచి పిల్లలకు జన్యుపరంగా సంక్రమించే రక్త సంబంధిత వ్యాధి అని తెలిపారు. ఈ వ్యాధి కారణంగా ఎర్ర రక్తకణాలు కొడవలి ఆకారంలోకి మారి త్వరగా నాశనం అవుతాయని, ఫలితంగా శరీరానికి తగినంత ఆక్సిజన్ అందక బలహీనత, అలసట, బరువు తగ్గడం, కామెర్లు, కాలేయం, ప్లీహము వాపు, తీవ్రమైన నొప్పులు వంటి సమస్యలు తలెత్తుతాయని వివరించారు.
వివాహానికి ముందు ఉన్న యువతీ యువకులు, సంతానం కోరుకునే దంపతులు, గర్భిణీ స్త్రీలు, వ్యాధి వచ్చే ప్రమాదం ఉన్న వ్యక్తులు తప్పనిసరిగా సికిల్ సెల్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధిని ముందుగానే గుర్తించడం ద్వారా సరైన చికిత్స అందించి సమస్యలను తగ్గించవచ్చన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని సీసీఎంబీ నుంచి వచ్చిన డాక్టర్ గిరిరాజ్ రతన్ చందక్ ఆధ్వర్యంలోని వైద్య బృందం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించింది. అంతకుముందు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు.
కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్, మనీషా, పుణ్యశ్రీ, ఆరోగ్య విస్తరణ అధికారులు రాంప్రసాద్, హరికిషన్, దేవా, పున్నమయ్య, రంజిత్, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, విజయ, కౌన్సిలర్లు హారిక, ఇంద్రజ, రుక్సానా, ధరణి, కిరణ్ కుమారి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్‌పూర్ లో సీబీఎస్‌ఈ పాఠశాలలు లేవు : ట్రస్మా

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 19, (విజన్ ఆంధ్ర): స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో ఎలాంటి సీబీఎస్‌ఈ పాఠశాలలు లేవనే విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలని ట్రస్మా డివిజన్ కమిటీ అధ్యక్షులు ఉబ్బని మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షుడు పెసరు సంజీవ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు కేసి జాన్ బన్నీ అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ మండల కేంద్రంలో రెండు మూడు పాఠశాలల్లో సీబీఎస్‌ఈ అనుమతులు లేకుండా ఉన్నట్లు ప్రచారం చేస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. కొత్తగా మార్కెట్లోకి వచ్చిన పాఠశాలలు అడ్మిషన్ల కోసం సీబీఎస్‌ఈ, ఇద్దరు ఉంటే ఒకరు ఉచితం, యూనిఫారాలు, బస్సు సౌకర్యం, పుస్తకాలు ఉచితం అంటూ చేస్తున్న ప్రచారాలను తల్లిదండ్రులు నమ్మవద్దని కోరారు. ప్రవేశ సమయంలో ఎనిమిది వేలతో ప్రవేశం పొందండి 10వ తరగతి వరకు కూడా అదే ఫీజు తీసుకుంటామని సాధ్యం కానీ హామీలు ఇవ్వడం సరికాదన్నారు. గతంలో అక్షర పాఠశాల యాజమాన్యం ఇలాంటి ప్రకటనలు, హామీలు ఇచ్చి విద్యార్థులను పాఠశాల చేర్పించుకుని ఫీజులు వసూలు చేసుకున్న రెండు నెలలకే బోర్డు తిప్పేసి పారిపోయిన విషయాన్ని వారు గుర్తు చేశారు. సమావేశంలో డివిజన్ కమిటీ కోశాధికారి జార్జ్ బెన్నీ, సభ్యులు శ్రీనివాస్, జోసెఫ్, సతీష్ రెడ్డి, బంటి, కిరణ్ కుమార్, సరళ అరుణాచలం, రాజు, కవితా రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలతో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం ఎస్ గ్రామ శివారులో హుస్నాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతారం ఎస్ గ్రామ సర్పంచ్ మామిడి చంద్రకళ, స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి కేక్ కట్ చేసి కూలీలకు స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం బంక చందు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని, దేశ అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని అన్నారు. గతంలో వారి కుటుంబ సభ్యులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశానికి విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సోనియాగాంధీకి కృతజ్ఞతగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోతుగంటి బాలయ్య, ఉప సర్పంచ్ జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బొమ్మగాని రాజ్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు, నియోజకవర్గ స్పోర్ట్స్ ఇంచార్జ్ వెన్న రాజు, వివిధ గ్రామాల సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## అధీకృత డీలర్ వద్దనే కొనుగోలు చేయాలి

### రసీదు లను భద్రపరచుకోవాలి

**- మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఉప తహసిల్దార్ పరశురాం**



మర్పల్లి, జూన్ 19 (విజన్ ఆంధ్ర):మండలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు అందేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని సిరిపురం, తుమ్మలపల్లి, బిల్కల్, నర్సాపూర్, మండల కేంద్రం తో పాటు తదితర గ్రామా ల్లో విత్తన, పురుగుమందుల మరియు ఎరువుల సరఫరా కేంద్రాలనుమండల వ్యవసాయ అధికారి కె. శ్రీకాంత్, డిప్యూటీ తహసిల్దార్ పరుశురాం, ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, విక్రయ రికార్డులు పరిశీలించడంతో పాటు నిబంధనల ప్రకారం వ్యాపారం నిర్వహించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. నకిలీ లేదా నాణ్యతలేని వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల కోరిన ఎరువులు విత్తనాల ను మాత్రమే విక్రయించాలని వేరే వాటిని రైతులకు అంటగట్టే ప్రయత్నాలు చేయొద్దని కొనుగోలు చేసిన రైతులు కు తప్పని సరిగా రసీదు ఇవ్వాలని స్పష్టం చేశారు. రైతులు ఈ రసీదుల ను భద్రపరచుకోవాలనీ రైతులకు సూచించారు. అధీకృత డీలర్ వద్దనే ఎరువులు విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కనకరావు పాల్గొన్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## వర్షాభావాన్ని ఎదుర్కోవాలంటే ప్రత్యామ్నాయ పంటలే మేలు

**.ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ యూ. స్రవంతి**

బెల్లంపల్లి జూన్ 19 విజన్ ఆంధ్ర ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు వరి, పత్తి పంటలతో పాటు తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) బెల్లంపల్లి ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ యూ. స్రవంతి సూచించారు.

మంచిర్యాల, కొమురం భీం-ఆసిఫాబాద్ జిల్లాల నేలలు, వాతావరణ పరిస్థితులకు బెండ, గోరుచిక్కుడు, కాకరకాయ, బీరకాయ, దొండకాయ, మిరప వంటి కూరగాయల పంటలు అనుకూలమని తెలిపారు. అలాగే బొప్పాయి, జామ, సీతాఫలం వంటి పండ్ల తోటలు రైతులకు అదనపు ఆదాయాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.

డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్ విధానాలు అమలు చేస్తే 40 నుంచి 50 శాతం వరకు నీటిని ఆదా చేయవచ్చని చెప్పారు. నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని విత్తన శుద్ధి తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. పంటల తొలి దశలో కలుపు నివారణతో పాటు త్రిప్స్, తెల్లదోమ, మైట్స్ నివారణకు ఎకరానికి 8 నుంచి 10 పసుపు, నీలం రంగు స్టిక్కీ ట్రాప్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు నేలలో తేమ నిల్వ ఉండేలా పశువుల ఎరువు, వర్మీకంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు. ఉద్యాన పంటలు సాగు చేయలేని రైతులు జొన్న, సజ్జ, రాగి, కొర్ర వంటి చిరుధాన్యాలు, పెసర, మినుము, కంది, శనగ వంటి పప్పుధాన్యాలు, నువ్వులు, ఆముదం, పొద్దుతిరుగుడు వంటి నూనెగింజల పంటలను ప్రత్యామ్నాయంగా సాగు చేయవచ్చన్నారు. మొత్తం పొలంలో ఒకే పంట సాగు చేయకుండా 30--40 శాతం విస్తీర్ణంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తే వాతావరణ మార్పులను తట్టుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని డాక్టర్ యూ. స్రవంతి వివరించారు. మరిన్ని వివరాలకు కేవీకే, బెల్లంపల్లి లేదా స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు.

## కాంగ్రెస్ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలి: అడ్డి భోజారెడ్డి

ఆదిలాబాద్, జూన్ 19 (విజన్ ఆంధ్ర): ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసేంతవరకు కాంగ్రెస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ అగ్ర నాయకుడు, లోకసభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భోజారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి రాహుల్ చేస్తున్న సేవలను కొనియాడారు. ద్వేషాన్ని అంతం చేసి, ప్రజలను ఏకం చేయడానికి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేసిన భారత్ జోడో యాత్ర ఒక భారీ ప్రజా ఉద్యమంగా కొనసాగిందన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సంతోష్ రావు, ఎస్టీ సెల్ చైర్మన్ ఆనంద్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సంజయ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఖిజార్ పాషా, కౌన్సిలర్లు అన్నపూర్ణ, జిషాన్, మెహబూబ్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, శాంతన్ రావు, సుధాకర్ గౌడ్, రామ్ కుమార్, నగేష్, దీపక్ రావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఎవరి కులం ఎంతో వారికంత వాటా సాధించే వరకు పోరాటం

**-జేఏసీ కన్వీనర్ రాదండి దేవేందర్**

భూపాలపల్లి, జూన్ 19 (విజన్ ఆంధ్ర ) తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు ఇప్పటికీ అధికార అవకాశాలకు, నిర్ణయాధికార స్థాయిలకు దూరంగా నెట్టివేయబడుతున్నారని బీసీ, ఎస్సీ, ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ రాదండి దేవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు, రాజకీయ భాగస్వామ్యం కోసం బహుజన వర్గాలన్నీ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణలో జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడేలా వ్యవస్థ పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఎన్నో దశాబ్దాలుగా అగ్రవర్ణ ఆధిపత్య రాజకీయాల కారణంగా బహుజన వర్గాలకు తగిన స్థానం దక్కడం లేదని విమర్శించారు. కేవలం ఓట్ల కోసం మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలను ఉపయోగించుకుంటూ, అధికారంలో మాత్రం వారికి సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదన్నారు.

ఈ నేపథ్యంలో తెలంగాణలోని బహుజన వర్గాల ప్రజలు కుల, పార్టీ, ప్రాంత భేదాలను పక్కనపెట్టి ఏకతాటిపైకి వచ్చి రాజ్యాధికార సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ యువత నాయకత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, ఉద్యోగాలు, భూమి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల్లో బహుజన వర్గాలకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు అగ్రవర్ణాల ఆధిపత్య రాజకీయాలకు ఊరేగింపుగా మారకుండా, బహుజన సమాజ ప్రయోజనాల కోసం నిలబడాలని ఆయన సూచించారు. "బానిస మనస్తత్వాన్ని విడిచిపెట్టి, బహుజన ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ప్రజాప్రతినిధులు ముందుకు రావాలి" అని అన్నారు. తెలంగాణలో నిజమైన సామాజిక మార్పు రావాలంటే బహుజన వర్గాల ఐక్యతే మార్గమని, రాజ్యాధికారం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా చర్చలు, సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాదండి దేవేందర్ తెలిపారు.

## గోపాల్ పేట లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

గోపాలపేట, జూన్ 19:(విజన్ ఆంధ్ర)లిదేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్ గాంధీది అని గోపాల్ పేట్ మండల అధ్యక్షులు గగనం నరహరి అన్నారు . గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి గోపాల్పేట్ మండలాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మంద సత్య శీల రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపాల్ పేట్ మండల పార్టీ అధ్యక్షులు నరహరి మాట్లాడుతూ... దేశ సమైక్యత సమగ్రత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర నిర్వహించారని నరహరి అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్ రావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎండి బాల పీరు,గోవర్ధన్ రెడ్డి, బ్యాదరి శాంతయ్య, అబ్దుల్లా, హోటల్ శ్రీను,కొంకలి కృష్ణయ్య, శ్రీరాములు,అడ్వకేట్ ఆంజనేయులు,జోగు సంజీవ్, బత్తుల శ్రీశైలం, మహేష్, గోపాల్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో చంద్రమోహన్



బద్వేలు, జూన్ 19 (విజన్ ఆంధ్ర) స్థానిక నియోజకవర్గం అట్లూరు మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అట్లూరు మండలం లో వేదికగా భూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ, డికెటి భూములు అధికంగా ఉండడంతో భూ సంబంధిత సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని గుర్తించి తొందరగా పరిష్కరించేందుకు రెవిన్యూ యంత్రాంగం, ఆర్డీవో చంద్రమోహన్ ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆయన కోరారు అనంతరం ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక నెల–ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు ఇప్పటివరకు 300కు పైగా రెవిన్యూ సంబంధిత ఫిర్యాదులు నమోదు అయ్యాయని వాటన్నిటిని నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని ఫిర్యాదుదారులైన ప్రజలకు న్యాయం చేకూరేలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు రెవెన్యూ సిబ్బంది ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు

## మల్కారంలో 21న పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం

**- ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు**



దమ్మపేట, జూన్ 19 (విజన్ ఆంధ్ర): దమ్మపేట మండలంలోని మల్కారం గ్రామంలో ఈ నెల 21వ తేదీన (ఆదివారం) ఉదయం 11 గంటలకు పామాయిల్ రైతుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. గ్రామ ప్రజలు, పామాయిల్ రైతులు పార్టీలకు అతీతంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. రాష్ట్రంలో పామాయిల్ సాగు విస్తీర్ణం పెంపు, రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకోవడం, తెలంగాణను దేశంలో పామాయిల్ సాగులో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నందుకు మంత్రి తుమ్మలను పామాయిల్ రైతులు ఘనంగా సన్మానించనున్నారు. అదేవిధంగా, తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ రంగ ప్రవేశం చేసి 45 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దమ్మపేట మండల ప్రజలు ప్రత్యేక అభినందన సభను కూడా నిర్వహించనున్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన దమ్మపేట నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించి సుదీర్ఘకాలంగా ప్రజాభిమానాన్ని పొందడం తమ మండలానికి గర్వకారణమని స్థానికులు పేర్కొన్నారు. మల్కారం గ్రామ రైతులు, ప్రజలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. మంత్రి తుమ్మలకు అభినందనలు తెలియజేస్తూ, పామాయిల్ రైతుల సమస్యలు, సాగు అభివృద్ధిపై చర్చించేందుకు ఈ ఆత్మీయ సమ్మేళనం వేదిక కానుంది.

## కందిపాడు గిరిజనుల 'ఎర్రచీమల పచ్చడి'





**- అడవి తల్లి అందించిన అమృతం**

**- ఇది వారి ఆరోగ్య సంజీవని అని నమ్మకం**

**- ఆదివాసీలకు అడవిలో దొరికే ప్రతిదీ ఉపయోగమే**







చర్ల, జూన్ 19 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలంలోని కందిపాడు అనే చిన్న అటవీ గ్రామం , ఇక్కడికి వెళ్తే మీకు ప్రకృతి ఒడిలో దాగి ఉన్న అద్భుతమైన జీవన రహస్యాలు దర్శనమిస్తాయి , అటవీ ప్రాంతంలో దర్శనం ఇచ్చి ఆదివాసి పల్లెల్లో వారి కట్టుబాట్లు ఆచార సాంప్రదాయాలు, ఆహార అలవాట్లు అన్నీ కూడా పట్టణ ప్రాంతాల వారికి భిన్నంగా,వింతగాని కనిపిస్తాయి ,అందుకు ఉదాహరణ ఈ ప్రాంతపు ఆదివాసీల వింత ఆహార అలవాటు ఒకటి తెలుసుకోవాల్సిందే బయటి ప్రపంచానికి ఎర్రచీమలంటే మంట పుట్టించే చిన్న ప్రాణులు మాత్రమే కావచ్చు, కానీ కందిపాడు ఆదివాసులకు మాత్రం అవి ఆరోగ్య సంజీవని, తరతరాలుగా వస్తున్న వారి ఆచారంలో, ఈ ఎర్రచీమల వంటకం ఒక విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉంది, అదే వారు ప్రత్యేకంగా తయారు చేసే ఎర్ర చీమల పచ్చడి, ఎర్రచీమలు దొరికాయి అంటే ఆరోజు ఎక్కడలేని పండుగేవారికి.

**ప్రకృతితో ముడిపడిన ఆయుర్వేదం**

ఆదివాసుల నమ్మకం ప్రకారం, ఈ ఎర్రచీమల పచ్చడి కేవలం రుచి కోసం మాత్రమే కాదు, ఇది ఒక దివ్య ఔషధం గా భావిస్తారు, ఎండాకాలం ముగిసి వానకాలం మొదలయ్యే ఈ సంధికాలంలో, అడవిలో విరివిగా లభించే ఎర్రచీమలను వేటాడడం వీరి ఆనవాయితీ,ఎక్కడ దొరుకుతాయి అంటే ఇప్ప, పూసుకు వంటి పెద్ద చెట్లపై ఆకులను కలిపి గూడు కట్టుకుని నివసించే ఎర్రచీమలను వీరు సేకరిస్తారు, ఈ ఆహారాన్ని తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుందని, ఒళ్లు నొప్పులు, జ్వరం, తలనొప్పి వంటి సమస్యలు దరిచేరవని వీరి గాఢమైన విశ్వాసం, ఇది వారి శరీరానికి రోగనిరోధక శక్తిని ఇస్తుందని వారు నమ్ముతారు.

**వంటకం వెనుక ఉన్న విజ్ఞత**

ఎర్రచీమలు కుట్టినప్పుడు మంట పుడుతుందని మనకు తెలుసు, కానీ ఆ విషాన్ని ఎలా తొలగించాలో ఈ అడవి బిడ్డలకు బాగా తెలుసు, సేకరించిన చీమలను ఒక పాత్రలో వేసి వేడి చేస్తారు, ఆ వేడికి వాటిలోని ఆమ్ల గుణం (ఎసిడిక్ నేచర్) నశించి, తినడానికి సురక్షితమైన ఆహారంగా మారుతాయి, ఇలా సిద్ధం చేసుకున్న వాటికి అల్లం, వెల్లుల్లి, కారం, ఉప్పు, పసుపు వంటి ప్రకృతిసిద్ధమైన దినుసులను కలిపి రోట్లో నూరుతారు, ఈ పచ్చడిని వేడి వేడి అన్నంలో తింటే ఆ రుచే వేరు అని అక్కడి వారు చెబుతుంటారు, కొందరు దీన్ని ప్రత్యేకమైన చారుగా కూడా చేసుకుంటారు.

**ఒక జీవన సంస్కృతికి ప్రతీక**

ఆధునిక జీవనశైలికి మైళ్ల దూరంలో ఉన్న కందిపాడు ఆదివాసులు, తమకు కావాల్సిన ఆహారాన్ని ప్రకృతి నుండే సేకరించుకుంటారు, చీమల నుండి కూడా పోషకాలను వెతికి పట్టుకునే వీరి నేర్పు, అడవిపై వారికి ఉన్న పరిజ్ఞానానికి అద్దం పడుతుంది, ఇది కేవలం ఒక వింత వంటకం మాత్రమే కాదు, అడవిని, ప్రకృతిని దైవంగా భావించే గిరిజనుల సంస్కృతిలో ఒక భాగం, ఆదివాసీలకు అడవిలో దొరికే ప్రతిదీ ఒక ఉపయోగమే మట్టి నుండి మొదలు ఆకు, పండు, పువ్వు, చెక్క, ఎదురు , సెలయేరు, చెట్టు ఇలా అడవిలో కనిపించే ప్రతిదీ ఆదివాసీ గిరిజనులకు ఎంతగానో ఉపయోగపడుతుంటాయి, మీరు కూడా ప్రకృతికి ఇంత దగ్గరగా మట్టి వాసనలతో కూడిన ఇలాంటి సహజమైన రుచులను ఆస్వాదించాలంటే, వారి ఆచార సంప్రదాయాలను, డోలు, వాయిద్యాలను చూడాలంటే ఒక్కసారి కందిపాడు అడవుల్లోకి అడుగుపెట్టాల్సిందే!

విజన్ ఆంధ్ర ,ప్రతినిధి
జి. లక్ష్మణ్ కుమార్ , చర్ల